

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు ఆదివారం 19 నవంబర్ 2023 www.navatelangana.com

అటు..ఇటు జంప్

పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది నేతల్లో టెన్షన్ మొదలైంది. గ్రామ గ్రామాన వాడవాడన ప్రచారం నిర్వహిస్తూనే చేరికలపై దృష్టి సారించారు. తమ పార్టీలో స్వచ్ఛందంగా నాయకులు కార్యకర్తలు చేరుతున్నారని ప్రకటనలు చేస్తూ ప్రజల్లో అపోహ కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాలలో ఒకరు ఇద్దరు నాయకులు చేరితేనే వందల సంఖ్యలో తమ పార్టీలో చేరుతున్నారని అసత్యపు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా వాడుకుంటున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీపడి మరి ప్రచారం చేస్తున్నాయి. నేపథ్యంలో ఎవరు ఏ పార్టీలో చేరుతున్నారు.. నిజంగా ఎంతమంది చేరారు ..ఏ పార్టీకి ఆదరణ వస్తుందో తెలియని పరిస్థితిలో జనాలు ఉన్నారు. కేవలం నేతలు గ్లోబల్ ప్రచారాలతో తమ పార్టీకి క్రేజీ పెరుగుతుందని చెప్పుకునేందుకు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈ తంతు జోరుగా కొనసాగుతూనే ఉంది.



- చేరికలపై నేతల దృష్టి సోషల్ మీడియాలో గ్లోబల్ ప్రచారాలు
- ప్రచారాలలో అభ్యర్థుల మాటల తూటాలు

నవతెలంగాణ- మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా వలసలు జరుగుతూనే ఉన్నాయి. వాస్తవానికి ఒకరిద్దరు నాయకులు తప్ప పెద్దగా కార్యకర్తలు పార్టీలు మారడం లేదు. తాజాగా బీఆర్ఎస్ గిరిజన నాయకులు ఎమ్మెల్సీ మాజీ చీఫ్ విప్ భారతీరాగనాయక్, ఆమె తనయుడు గిరిజన నాయకుడు స్కైలాబ్ నాయక్, దామరచర్ల ఎంపీపీ నందిని రవితేజ శుక్రవారం పీసీసీ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి అదేరోజు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం హైదరాబాదులో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరి వెంట పెద్దగా కార్యకర్తలు నాయకులు పార్టీ మారనప్పటికీ తమ వెంట నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చారని గ్లోబల్ ప్రచారం చేశారు. ఇటీవల కాంగ్రెస్‌లో ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరికలు జరిగినట్లు ప్రతిరోజు సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరిగింది కానీ వాస్తవానికి గ్రామంలో 5 నుంచి పదిమందికి మించకుండా మాత్రమే చేరికలు జరగడం, దానికి ఓ సున్నా కలుపుకొని వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు.

ప్రచారంలో మాటల తూటాలు

మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రధాన త్రిముఖ పోటీ నెలకొంది బీఆర్ఎస్, సీపీఐ(ఎం), కాంగ్రెస్ అభ్యర్థులను తీవ్ర పోటీ నడుస్తున్నది. బీఆర్ఎస్ తరపున నల్లమోతు భాస్కరరావు సీపీఐ(ఎం) తరపున జూలకంటి రంగారెడ్డి, కాంగ్రెస్ తరపున బత్తుల లక్ష్మారెడ్డి పోటీ పడుతున్నారు. ఈ ముగ్గురు నియోజకవర్గంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేశానని

మిగతా 7లో...



పారదర్శకంగా రెండవదశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్

- పోలింగ్ కేంద్రాలకు సాఫ్ట్ వేర్ ద్వారా కేటాయింపు పూర్తి
- 20, 21నహోం ఓటింగ్
- కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అవినాశ్‌చంపావత్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పారదర్శకంగా రెండవ దశ ఈవీఎం యాంత్రాల ర్యాండమైజేషన్ రాజకీయ నాయకుల సమక్షంలో పూర్తి చేసినట్టు కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అవినాశ్ ఛంపావత్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్వి కర్ణన్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రెండవ దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. సాఫ్ట్ వేర్ ద్వారా నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్‌లు,కంట్రోల్ యూనిట్ లు,వివి ప్యాట్ లను నల్గొండ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి రవి కేటాయింపు చేశారు. మొదటి విడత ర్యాండ మైజేషన్ లో నల్గొండ నియోజక వర్గానికి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ద్వారా 284 పోలింగ్ కేంద్రాలకు 25 శాతం రిజర్వ్ తో 355 బ్యాలెట్ యూనిట్ లు,355 కంట్రోల్ యూనిట్ లు, 40 శాతం రిజర్వ్ తో 397 వివి ప్యాట్ లు కేటాయించారు. నామినేషన్ ఉపసంహరణ తర్వాత 31 మంది అభ్యర్థులు బరిలో నిలవడం తో ఒక బ్యాలెట్ యూనిట్ కు అదనంగా బ్యాలెట్ యూనిట్‌లు అవసరం కావడం తో శుక్రవారం సాయంత్రం ర్యాండమైజేషన్ నిర్వహించి అదనపు బ్యాలెట్ యూనిట్ లు 355 బ్యాలెట్ యూనిట్ లు కేటాయింపు చేశారు.శనివారం నిర్వహించిన ర్యాం డమైజేషన్ నిర్వహించి 710 బ్యాలెట్ యూనిట్ లు,355 కంట్రోల్ యూనిట్ లు,397 వివి. ప్యాట్ లు సాఫ్ట్ వెర్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయింపు

మిగతా 7లో...

కుట్రలతో అధికారంలోకి రావాలని ఆరాటం

- కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయాలని బ్రష్టు పట్టించారు
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

7లో...

ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణే ధ్యేయం



- డీసీపీ రాజేష్ చంద్ర

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిపించడమే ధ్యేయమని, అందుకు అవసరమైన భరోసా ఓటర్లకు కల్పించాలని డీసీపీ రాజేష్ చంద్ర అన్నారు.శనివారం మండలంలోని మల్యాల, పీజీతండా తిమ్మాపురం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఓటరు నిర్భయంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట భువనగిరి ఏసీపీ ఎస్. వెంకట్ రెడ్డి, బొమ్మలరామారం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

పేదల గొంతుక రంగన్నను గెలిపించండి

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు విజయన్ రాఘవన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదల గొంతుకగా నిరంతరం ప్రజల పక్షాన పోరాడే రంగన్నను గెలిపించాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎంపీ విజయన్ రాఘవన్ కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ మండలంలోని గూడూరు లక్ష్మీపురం గ్రామాల్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, రైతాంగ, ఉద్యోగ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. రంగన్న లాంటి నాయకులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరముందని ,పేదల గొంతుకగా నిలిచి మీకు అండగా నిలుస్తారని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ డబ్బు ప్రలోభాలకు గురికాకుండా అందరి కోసం పనిచేసే నాయకులను గెలిపించాలని కోరారు. కార్మికులు, రైతులు, రైతు కూలీల కోసం పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పల్నాడు రాజకీయం చేస్తారని వారిని గెలిపిస్తే మిర్యాలగూడను పల్నాడు రాజకీయంగా మారుస్తారని హెచ్చరించారు.'అందరి వాడిగా, మీవాడిగా మీ కోసం పని చేస్తాను' అని హామీ నిచ్చారు. తనను గెలిపించి అసెంబ్లీకి పంపించితే మిర్యాలగూడ నియోజవర్గ గౌరవాన్ని



కాపాడుతానని రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని గుర్తించేలా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, రమ, జ్యోతి, ఎంవి రమణ, డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశురాములు, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజాద్, వదూద్ ,తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం నవంబర్ 19, 2023 | www.navatelangana.com

సాగర్‌లో భగత్‌కు ఎదురుగాలి

- సామాజిక వర్గాన్ని సైతం పట్టించుకోని భగత్
- ప్రత్యర్థులపై అనుచరుల దాడులు
- మౌనం వహిస్తున్న ఎంఎల్ ఏ
- తెరమీదికి వచ్చిన స్థానికత


దాడి చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్లో బీఆర్ఎస్‌కు ఎదురుగాలి వీస్తుంది. భగత్ ఓటమి తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. భగత్ ఎంఎల్ఏగా గెలిచిన రెండేండ్లుగా సాగర్లో కులాలమధ్య, వర్గాలమధ్య వర్గ పోరు ఎక్కువైందని చర్చ జరుగుతుంది.రెడ్డి సామాజిక వర్గాన్ని ప్రతిసారీ విమర్షలు,తిట్టడం వంటివి చేయడం జరుగుతుందని చర్చించుకుంటున్నారు. అంతేగాక తమ సామాజిక వర్గాన్ని కూడా పట్టించుకోవడం లేదని విమర్శలు కూడా వచ్చాయి. నోటిదురుసు ప్రవర్తనతో చాలా మంది బాధపడుతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా ఓటర్లు నోముల భగత్ కు వ్యతిరేకత చూపుతున్నట్టు ఇక్కడి పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి.పోడు భూములు అర్హులకు కాకుండా అనర్హులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇవ్వడంతో నాగార్జునపేటలో అర్హులు, అనర్హులు బాహ బాహికి దిగి కొట్టుకోవడం కూడా జరిగింది. అంతే గాక దళిత బంధు, గృహలక్ష్మి లో కూడా చాలా లోపాలు జరిగాయని చర్చ జరిగింది.

ప్రత్యర్థుల పై అనుచరుల దాడులు

ఈ నెల 14 న నాగార్జునసాగర్ బీజేపీ అభ్యర్థి కంకణాల నివేదిత రెడ్డి భర్త, బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి పై విచక్షణ రహితంగా బీఆర్ఎస్ కార్యకర్తలు కొట్టి దాడి చేశారు. దాంతో ఆయన హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. 40ఏండ్లుగా జానారెడ్డి హయాంలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడు జరుగలేదని, భగత్ గెలిచిన తరువాత మొదటి సారి ఈసంఘటన జరుగడంపై నియోజకవర్గం ప్రతి గ్రామంలోనూ ఎక్కడ సూసిన అదే విషయం పై చర్చించుకుంటున్నారు. ఇప్పటికే సాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి భారీగా కాంగ్రెస్‌లోకి వలసలు జరిగాయి.ఈ నేపథ్యంలో ఇంకా భారీగా వలసలు జరిగే అవకాశాలున్నాయి.

భగత్‌కు ఎదురుగాలి

సాగర్‌లో కారు స్పీడుకు బ్రేకు పడనుంది. భగత్ స్థానికుడు కాదని నోముల నరసింహ్మయ్య మరణంతో అయన కుమారునిగా సానుభూతితో గెలిచారని, గెలిచిన తరువాత రెండేళ్లుగా ఆయన తమ వర్గాన్ని పెంచి పోషించుకుంటున్నారని, ఆయన పోషించిన వర్గమే కంకణాల శ్రీధర్ రెడ్డిపై దాడి చేశారని, ప్రజల్లో చర్చ జరుగుతుంది. అయితే దాడి జరిగిన విషయం పై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన లు చేయక మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటి?అయితే ఈ దాడి తరువాత భగత్ స్థానికత పై ప్రజల్లో చర్చ జరుగుతుంది.భగత్ పైస్థానికత వ్యతిరే కత, గొడవలు, దాడులు ఇవన్నీపోయి నియోజకవర్గం మళ్ళీ ఎప్పటిలాగే వుండాలంటే స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించు కోవాలని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చించు కుంటున్నట్లు సమాచారం. వీటన్నింటిన్ని కాంగ్రెస్ అదునుగా చేసుకొని బీఆర్ఎస్ సర్కార్ వైషమ్యాలను ఎండగడుతూ ఆరు హామీలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళుతున్నది. దీంతో ఇప్పటికే గాడి తప్పిన కారుకు ఇలాంటి సంఘటనలతో బ్రేక్ పడనుందని చర్చించుకుంటున్నారు.

అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ-చండూరు

మునుగోడు నియోజకవర్గం అంతా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించాలని చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం కోరారు. శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన పెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తిరుగుతూ వివరించారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు ఏర్పాటు జరిగాయి అన్నారు. ప్రభాకర్ రెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉండే వ్యక్తి అని ప్రజా సంక్షేమ కోసమే పాటుపడే వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తిని పోగొట్టుకుంటే నియోజకవర్గానికి ఇబ్బందికరమన్నారు. ఇది ఏమైనా ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు గడ్డపై గులాబీ జెండా గురవేయవలసిన అవసరం మనందరి పైన ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే చూసి ఇతర పార్టీల నుండి భారీగా చేరుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ తోనే సమగ్ర అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పచ్ కుమారి ఇడం రోజా, కైలాసం ,అవ్వారి శ్రీనివాస్ చే రుపల్లి భాస్కర్,ఎంపీటీసీ లు బండారి చంద్రయ్య బొడిగా వెంకటేశం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలి

కూసుకుంట్ల అరుణ

పేదల సంక్షేమ కోసం నిరంతరం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కూసుకుంట్ల అరుణ అన్నారు. శనివారం చండూరు ఆమె కుటుంబ సభ్యులతో కలిసి మున్సిపల్ కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మహిళలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. మున్సిపాలిటీలో అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు జరగాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి వెంకన్న, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు బూతురాజు దశరథ, హైమద్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

విలీన, శివారు ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ , సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తాం

- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి సుధాకర్ రెడ్డిని గెలిపించాలి
- ఊట్కూరు నారాయణరెడ్డి

నవతెలంగాణ- నలగొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంలో విలీనమైన ఏడు గ్రామ పంచాయతీల్లో పట్టణ శివారు ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి ,జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ అన్నారు. శనివారం పట్టణంలోని మర్రిగూడ 14 వ వార్డులో ఆ పార్టీ అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో నల్గొండ పట్టణంలో ఏడు గ్రామ పంచాయతీలు విలీనం చేసినప్పటికీ అంతర్గత రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విఫలమయ్యాయని ఆరోపించారు. పేరుకు మాత్రమే పట్టణంలో కలిపారని అదనంగా ఎలాంటి అభివృద్ధి జరగకపోగా ఉన్న ఉపాధి హామీ పని కూడా కోల్పోయి పని లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రభుత్వ రంగ సంస్థలలో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీలందరినీ హమాలీలందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తింప చేయడానికి జరిగే పోరాటంలో హమాలీలకు అండగా నిలబడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, హమాలీ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం దొడ్డి కొమరయ్య భవన్లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్లగొండ పట్టణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను మార్పులు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తూ యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్మిక పోరాటాలకు అండగా నిలబడుతున్న కమ్యూనిస్టు పార్టీలను అసెంబ్లీకి పంపాలని కార్మిక వర్గమంతా సీపీఐ(ఎం)అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ నాయకులు అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, మారగోని నగేష్, సలివోజు సైదాచారి, కాసర్ల గౌతంరెడ్డి, పాలాధి కార్తీక్, రాపోలు చంద్రయ్య, కర్నాటి శ్రీరంగం,దొండ శ్రీశైలం, రాధాకృష్ణ ,ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కత్తుల యాదయ్య, కార్యదర్శి శంకర్, యాదగిరిరెడ్డి, చంద్రం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలోని పలువార్డుల్లో శనివారం నకిరికల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, సిలువేరు మౌనిక శేఖర్ ,పాటి మాధవరెడ్డి దాసరి నరసింహ, కోనేటి ఎల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

బొజ్జ చిన్న వెంకులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

చిట్యాల టౌన్:ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు విజయాన్ని కాంక్షిస్తూ చిట్యాల మండలం లోని వెలిమినేడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి చట్టసభల్లో కమ్యూనిస్టులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీనివాసులు ,మండల కమిటీ సభ్యులు నెల్లికంటి నరసింహ , గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్, స్థానిక నాయకులు దేశగోని నరసింహ, అర్రూరి నరసింహ, పోలగొని సత్తయ్య, భస్మయ, నాతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



తల్లి సోనియమ్మ రుణం తీర్చుకుందాం

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

హస్తం గుర్తుకు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకుందామని కాంగ్రెస్ సూర్యాపేట నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జయరాం గుడితండా, లక్ష్మి నాయక్‌తండా, వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కోలాటాలతో స్వాగతం పలికి నీరాజనం పలికారు. ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల కార్యకర్తలను పార్టీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేద ప్రజల పార్టీ అన్నారు.బీఆర్ఎస్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పలు కార్యక్రమాలలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు ధర్మార్జున్, టీపీసీసీ అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి, మండలఅధ్యక్షుడు వీరన్ననాయక్, ఎంపీటీసీ వాసుదేవరావు, నాయకులు పెద్దిరెడ్డి రాజా,చింతమల రమేష్, వెన్న మధుకర్‌రెడ్డి, సమీర్, అప్పిరెడ్డి,నర్సిరెడ్డి, అనిల్,టీజేఎస్ మండల అధ్యక్షుడు సుమన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండాను ఎగరవేసి మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపే బాధ్యత మీదేనని కాంగ్రెస్ మునుగోడు అభ్యర్థి



కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.రాష్ట్రంలో 70నుండి 80 సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దోపిడి, భూదందా, గుండాయిజానికి వ్యతిరేకంగా ప్రజలు ఓటు అనే ఆయుధంతో, అరాచక శక్తులు అవినీతిపరులను ఈ ప్రాంతం నుండి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.స్థానికుడైన మందులసామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.పోరాడి సాధించుకున్న తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతుందని కుటుంబ పాలన అంతం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు.కాంగ్రెస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడారు.తుంగతుర్తి నియోజకవర్గంలో అవినీతి, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన తెలంగాణ ఉద్యమకారుడు నిస్వార్థ సేవాపరుడు, అందరికి అందుబాటులో ఉండే మందుల సామేల్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, ఎన్ఎస్యూ ఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు దుంపల కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్, మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, ఎండి ఆఫీజ్, పేరాల వీరేష్, దాచేపల్లి వెంకన్న, జిమ్మీ లాల్, గుంతకండ్ల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య,పత్తెపురం సుధాకర్, పేరాల పూలమ్మ ,జే శోభారాణి, నూతనకల్ మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాడోజు శ్రీకాంతాచారి, సర్పంచి తీగల కరుణ శ్రీ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాళ్లగడ్డను బంగారుగడ్డ చేసింది బీఆర్ఎస్సే

● జగదీశ్‌రెడ్డి సతీమణి సునీతాజగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని తాళ్లగడ్డను బంగారుగడ్డగా మార్చిన ఘనత మంత్రి జగదీశ్‌రెడ్డి మాత్రమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీతాజగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తాళ్లగడ్డలోని 27,29 వ వార్డులలో గడపగడప ప్రచారం నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడారు.జగదీశ్‌రెడ్డి హయాంలోనే అన్ని రంగాల్లోనూ సూర్యాపేటఅభివృద్ధి చెందిందన్నారు.కాంగ్రెస్, బీజేపోళ్లను నమ్మితేమోసపోతం..గోసపడ్తామన్నారు. సూర్యాపేట అభివృద్ధిని అడ్డుకోవడానికి మంత్రికి వ్యతిరేకంగా ఏకమై వస్తున్న తోడేళ్ల మందను ప్రజలే తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సూర్యాపేటకు శాపం అని అభివృద్ధి, సంక్షేమమే మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రధాన ఎజెండా అయితే,పదవులే కాంగ్రెస్ నేతలకు ఎజెండా అని పేర్కొన్నారు. 2014 తర్వాత సూర్యాపేట అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని కోరారు.మరోసారి ఆశీర్వదిస్తే సూర్యాపేట యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మూడవ దఫా పాలన ఉండబోతుందన్నారు.15,000 మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను ఏర్పాటు చేసి, పారిశ్రామిక హబ్ గా సూర్యాపేటను మార్చబోతున్నారని పేర్కొన్నారు.ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



కాంగ్రెస్‌లో చేరికలు

మోతె:వందలాదిమంది శనివారం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరారు.వీరు ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తం పద్మావతి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు ఆధ్వర్యంలో లాల్ తండా ,అప్పన్నగూడెం, కర్మాయలగూడెం,ఉర్లుగొండ,రాందాసుతండా,రాయికుంటతండా, రామునితండా, బోడబండ్లగూడెం గ్రామాలకు చెందినవారు 600 మంది చేరారు .ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మూడుటన్నుల నల్లబెల్లం, 50 కిలోల పట్టిక స్వాధీనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది, మఠంపల్లి చెక్‌పోస్టు సిబ్బంది ఉమ్మడిగా నిర్వహించిన తనిఖీలలో ఏపీ చిత్తూర్ నుండి వరంగల్‌కు అశోక్ లేలాండ్ లారీలో తరలిస్తున్న మూడుటన్నుల నల్లబెల్లం, 50 కిలోల పట్టికను ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి స్వాధీనం చేసుకాన్నరు.గంజి కాలేబును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిచారు. ఈ దాడుల్లో మఠంపల్లి ఎస్సై బాలకృష్ణ,చెక్‌పోస్టు సిబ్బంది జయరాజు, ఎక్సైజ్ ఎస్సైలు వెంకన్న, దివ్య, జగన్మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగయ్య, రవి, నాగరాజు, నరేష్ ,ప్రవీణ్, నాగమణి, ధనుంజయనాయుడు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కాసర్ల పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొల్లం అవిలయ్య గారు,కొంగల నర్సయ్య, పలువురు నాయకులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు బొడ్డు రామలింగయ్య యాదవ్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కసనబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు ఇటికాల సాయిలు, లోడంగి లింగరాజు,వార్డు సభ్యుడు చెరుకు తిరుపతయ్య, ఉయ్యాల రాము,మచ్చ మహేష్, మచ్చ మధు, మచ్చ సైదులు పాల్గొన్నారు.

మల్లు లక్ష్మీ గెలుపు అభివృద్ధికి గెలుపు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే మల్లులక్ష్మీ గెలుపు అభివృద్ధికి మలుపు అని ఆ పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.శనివారం మండల పరిధిలోని శ్రీనివాసాపురం, అమరవరం గ్రామంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు.గతంలో వామపక్ష నాయకులు, ఎమ్మెల్యేలుగా ఉన్న సమయంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.స్థానిక సమస్యలపై అవగాహన కలిగియున్న మల్లు లక్ష్మీని శాసనసభకు పంపిస్తే నియోజకవర్గ సమస్యలతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాల, మహిళల సమస్యలపై శాసన సభలో పేదల తరపున గళం వినిపించే అవకాశం ఉందన్నారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో మల్లు లక్ష్మీ సుత్తికొడవల్లి నక్షత్రం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి షేక్ ఖాశీం, షేక్ సైదా, బాలసైదులు, సీతారాములు పాల్గొన్నారు.



భారీ మెజార్టీతో గాదరి గెలుపు ఖాయం

నవతెలంగాణ-మద్దిరాల

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోల్కొండ మల్లేష్ అన్నారు.శనివారం మండలంలోని పోలుమళ్ళలో తన ఆధ్వర్యంలో కిశోర్ కుమార్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా ఈ మండలాన్ని కిశోర్‌కుమార్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల నాయకులు కొమ్ము రాజు,పాల్వాయి వెంకన్న, మీసాల ఉపేందర్, లంజపల్లి వెంకన్న, మైసయ్య,మహేష్, కొండా నగేష్,వెంకటేష్,ప్రశాంత్,శివ కృష్ణ, కొమ్ము వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



మాధురి కుటుంబాన్ని పరామర్శించిన మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇటీవల బస్సు ప్రమాదంలో మరణించిన మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన దోరేపల్లి. మాధురికుటుంబాన్ని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీ నాగార్జునరెడ్డి శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంగళవారం భువనగిరి బస్ డిపోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మాధురి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన మాధురిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.ఆమె తండ్రి దోరేపల్లి వెంకటేశ్వర్లు పార్టీ మండల కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పారేపల్లి శేఖర్‌రావు,కొలిశెట్టి యాదగిరిరావు,కోట గోపి, కొదమగుండ్ల నాగేష్, పాతూరు శ్రీనివాస్‌రావు, జొన్నలగడ్డ వెంకన్న,షర్టు వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-తిరుమలగిరి

భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు రాజగోపాల్‌రెడ్డి ,తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్‌తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్. శుక్రవారం సుమారు 3000 మంది ముఖ్య అనుచరులతో భారీ ర్యాలీతో బయల్దేరి నూతనకల్ మండలకేంద్రంలో కాంగ్రెస్‌లో చేరారు.ఎంతో ఆదరణతో, సమున్నతమైన గౌరవంతో స్వాగతించిన, కాంగ్రెస్ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడు, స్థానికుడు, నిస్వార్థసేవా పరుడు మందుల సామేల్ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలి

- **కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**



నవతెలంగాణ-భువనగిరిరూరల్

సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి మండలంలోని హనుమపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ, ప్రజలకు అండగా ఉండే ఏకైక పార్టీ ఎర్రజెండా అన్నారు. ప్రజల కోసం పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ(ఎం) అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పాదయాత్రలు సైతం చేపట్టిన ఘనత సీపీఐ(ఎం)కే దక్కిందన్నారు. బీబీనగర్ నిమ్స్ లో వైద్య సేవలు అందించాలని, ఎయిమ్స్‌గా మార్చడానికి అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. రైతులకు సాగు,తాగునీటి కోసం ముఖ్యంగా చిన్న నీటి కాలువలు అయిన బునాది గాని, బొల్లపల్లి, పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువల కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు.కళ్లేశ్వరం ప్రాజెక్టులో భాగంగా బస్వాపురం రిజర్వాయర్లో ముంపులకు గురవుతున్న భూ నిర్వాసితుల పక్షాన నెలల తరబడి రిలే నిరాహార దీక్షలు, నిరాహార దీక్షలు, వంటావార్పు పాదయాత్రలు చేపట్టి నిర్వాసితులకు బాసటగా నిలిచిందన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యల వాణి వినిపించాలంటే కొండమడుగును గెలిపించాలని కోరారు. ప్రజానాట్యమండలి కళాకారుల ఆధ్వర్యంలో ఈర్లపల్లి ముత్యాలు, వెంకటేష్, భాస్కర్ ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ఎదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ దయ్యాల లక్ష్మి బండి శ్రీను, దయ్యాల మల్లేష్, కుకుట్ల కృష్ణ, కళ్యాణ్, లక్ష్మీ నరసయ్య, తోటకూర ఐలయ్య, తెల్జూరి మాణిక్యం, తోటకూరి గణేష్, కుసుమ మధు, పాండాల ఆంజనేయులు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.



కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కేంద్రంలోని 33,45 బూతుల్లో కౌన్సిలర్లు ఎమ్‌డి.బాబాషరీఫ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభాకర్‌రెడ్డితోనే చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, ముషీర్, సాయి, యజ్ఞమచారి, సునీల్, శ్రీను పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- **బీర్ల ఐలయ్య**



నవతెలంగాణ-రాజాపేట

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం ఖాయమని, బీఆర్ఎస్ పార్టీని పాతాళం లోకి పాత రేయండని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు పిలుపునిచ్చారు. కొండ్రెడ్డి చెరువు పాముకుంట పుట్టగూడెం సింగారం, జాల ,కుర్రారం బూరుగుపల్లి, పారుపల్లి,బొందుగుల, సోమవారం , లక్ష్మక్క పల్లి, దూది వెంకటాపురం లలో శనివారం ప్రజా చైతన్య యాత్రలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని ,మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని రైతుబంధు కింద సంవత్సరానికి రూ.15000 రూపాయల ఆర్థిక సాయం, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందని ప్రజలకు ప్రజలకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి రాగిర్ది రాజిరెడ్డి ,రైతుబంధు అధ్యక్షులు గౌటే లక్ష్మణ, జిల్లా నాయకులు పంచ వీరారెడ్డి, బోళ్ల కొండల్ రెడ్డి, ఆడపు శ్రీశైలం, కాలే సుమలత,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, సర్పంచ్ నర్సమ్మ, గంధ మల్ల నర్సింలు, ఇస్తారి, శీతాల వీరయ్య, కాలే నర్సింలు, బక్కయ్య, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.



26న భువనగిరికి సీతారాం ఏచూరి రాక

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి, మునుగోడు, నకిరేకల్ సిపిఎం అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహిస్తున్నట్లు, గతంలో తెలిపిన తేదీల్లో స్వల్ప మార్పు జరిగిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. శనివారం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భువనగిరి నియోజవర్గం లో కొండమడుగు నరసింహ మునుగోడు నియోజకవర్గంలో దోనూరి నర్సిరెడ్డి నకిరేకల్ లో బొజ్జ చిన్న వెంకులు పార్టీ తరపున పోటీ చేస్తున్నారని ఈ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ,కాంగ్రెస్, బీజేపీలను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఉత్తమ పార్లమెంటీరియను సీతారాం ఏచూరి గారు ఈ నెల 26న మధ్యాహ్నం 1:00 గంటలకు భువనగిరిలో రోడ్ షో లో పాల్గొంటారని జిల్లా ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కమ్యూనిస్టులేని అసెంబ్లీ దేవుడు లేని దేవాలయం లాంటిది అదే పాలకుల మెడలు మంచి ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు గెలవాలని లేకుంటే పాలన ఏకపక్షమై తన స్వాములకు ఉపయోగపడే విధంగా మారుతుందని పోరాడే కమ్యూనిస్టులకే అధికారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరు మల్లేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజా తెలంగాణ వస్తుంది

- **ఎన్నికల ప్రచారంలో జయవీర్‌రెడ్డి**

నవతెలంగాణ-పెద్దవూర

కాంగ్రెస్‌ను గెలిపిస్తే తెలంగాణలో దొరల తెలంగాణ పోయి ప్రజా తెలంగాణ వస్తుందని గెలువు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ సాగర్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు .శనివారం మండలంలో పాల్తీ తండా,పర్వేదుల జయరాంతండా, కోమటికుంట తండా, బాసోనిబావి తండా, ఉట్లపల్లి గేమ్యానాయక్ తండా, పులిచర్ల, పోతునూరు, ఏనీమీదగూడెం, సంగారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు జానారెడ్డికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. తొమ్మిదేండ్లు బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చి చూశారు కదా.. ఇపుడు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని, ఇచ్చిన హామీలన్నీ అమలవు తాయని చెప్పారు.సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఖర్గే ఇచ్చిన మాటను అమలు చేసి తీరుతారన్నారు. మహిళలకు ప్రతినెలా రూ.2500, రూ.500లకే వంట గ్యాస్ సిలిండరు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి, శిశుపాల్‌రెడ్డి జిల్లా నాయకులు గడ్డం పల్లి వినయ్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, బిచ్చునాయక్, హర్జా, ఇంద్రగంటి వెంకటరెడ్డి,బీరెడ్డి బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరి

పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎండీ. జలీల్ ఈరోజు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు మైనార్టీల చదువు కోసం కాంగ్రెస్ పార్టీ పలు పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు అవే చిస్తి పాల్గొన్నారు.

చట్టసభలో కమ్యూనిస్టులు గళం విప్పాల్సిన అవసరముంది

- **సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి**



చండూరు :ప్రభుత్వాలను ప్రశ్నించడానికి,చట్టసభలలో ప్రజా సమస్యలపై నిలదీయడానికి కమ్యూనిస్టుల గళం విప్పాల్సిన అవసరం ఉందని సిపిఐ(ఎం) మునుగోడు అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తుమ్మలపల్లి,బంగారిగడ్డ, అంగడిపేట చండూరు, శీర్దపల్లి గ్రామాలలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో గత 10 ఏళ్ల కాలంలో ఎమ్మెల్యేలుగా కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల ప్రజల తరఫున మాట్లాడడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. చండూర్ ప్రాంతం కమ్యూనిస్టుల అడ్డా అని, తాను కూడా ఆరు సంవత్సరాలుగా చండూరులో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాను అని గుర్తు చేశారు. మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ టీఆర్ఎస్ అభ్యర్థులు పార్టీలు మారి నియోజకవర్గ ప్రజల ముందు చులకనగా రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. సంవత్సర క్రితం మునుగోడులో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి బీజేపీకి, బీజేపీ నుండి కాంగ్రెస్‌కు మారి పోటీ చేయడం వీళ్ళ వ్యాపారం కోసం పదవులను అడ్డం పెట్టుకొని కోట్లకు పడగలేత్తడం తమ అభివృద్ధి మీద ఏ మాత్రం శ్రద్ధ లేదని అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే నాయకులను గెలిపిస్తే ప్రజా సమస్యలతో పాటు పేద ప్రజలకు అందాల్సిన పథకాలను ప్రజలకు అందించేందుకు, ప్రశ్నించే గొంతుగా పనిచేసేందుకు తమను సుత్తి కొడవలి నక్షత్రంపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, , మొగుదాల వెంకటేశం, ఆనగంటి వెంకటేష్ , శివకుమార్, జరిపోతుల ధనంజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



'మారోమారు గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం'

నవతెలంగాణ-చింతపల్లి

మరోసారి దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని బీఆర్ఎస్ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు.శనివారం చింతపల్లి మండలం దేన్యతండ ,తీదేడు (వెంకటంపేట),నెల్వలపల్లి,ఉప్పరిపల్లి ,తిరుమలపురం,నసర్లపల్లి, బోత్యతండ, జర్పులతండా, హేమ్మంతలపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడారు.దేవరకొండ ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది. ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాడిత్య రమేష్ నాయక్,కంకణాల వెంకట్‌రెడ్డి,రమావత్ జగన్‌లాల్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,మహిళ అధ్యక్షురాలు సుమతిరెడ్డి,ఎర్ర కృష్ణజాంబవ్ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపండి

• సీపీఐ(ఎం)హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టుల్ని అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అధ్యక్షతన మొదలైన ఎన్నికల ప్రచారయాత్ర కల్లూరు, ముకుందాపురం, దాసారం నుండి మేడారం, బక్కయ్యగూడెం, ఫత్తేపురం, జానలదిన్న మీదుగా సాగింది.ఈ సందర్భంగా మల్లులక్ష్మీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఎవరికోసం జరిగిందో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు.భూమి, భుక్తి, విముక్తి కోసం జరగగా క్రమేపి అది వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రూపాంతరం చెందిందన్నారు.ఈ సందర్భంగా పది లక్షల ఎకరాలను పేదలకు పంచిపెట్టిన ఘనచరిత్ర కమ్యూనిస్టులదన్నారు. అలాంటి చరిత్ర కలిగిన గ్రామాల్లో పెంచికల్ దిన్న గ్రామం ఒకటన్నారు.ఈ గ్రామం నుండి వీర తెలంగాణసాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని ఏడుగురు వీరమరణం పొందారన్నారు.ఈ గ్రామంలో పుట్టిన అరిబండి లక్ష్మీనారాయణ ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) బలోపేతం కోసం కృషి చేశారన్నారు.అలాంటి నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకుని వారసత్వంతో వారి అడుగుజాడల్లో నడుస్తున్నామన్నారు. పేదల కోసం, దళిత గిరిజనుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, విద్యార్థి, యువజనుల హక్కుల కోసం ,అంగన్వాడీలు, ఆశా వర్కర్ల జీతాలు పెంచడం కోసం, గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచడం కోసం, కార్మిక కర్షక వర్గాల కోసం వారి హక్కుల కోసం ఎర్రజెండా పోరాటం చేసిందన్నారు.ఏ పోరాటం చూసినా ఎర్రజెండా చేసిందని, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పేదల పక్షాన ఏనాడూ పోరాడింది లేదన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం నెరవేరలేదని విమర్శించారు.మహిళలందరి కోసం పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి మహిళలకు మొండిచేయి చూపారని తెలిపారు.అందుకే గ్రామ గ్రామాన కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పించేంతవరకు పోరాటం చేస్తున్నామన్నారు. ఐద్వా సంఘం పోరాట ఫలితంగానే మహిళలకు పొదుపు సంఘాల గ్రూపులు ఏర్పాటు చేశారన్నారు. నాడు చంద్రబాబు హయాంలో ఐద్వా నాయకత్వంలో మల్లు స్వరాజ్యం, ఎస్ పుణ్యవతి, స్వర్ణవతి వంటి నాయకులు చేసిన పోరాట ఫలితమే డ్వాక్రా గ్రూప్ సంఘాలన్నారు. అలాంటి పోరాట చరిత్ర ఉన్న పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. అందుకే ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నాగేష్, కందగట్ల అనంతప్రకాష్, అల్వాల శ్రీధర్, మర్రి నాగేశ్వరరావు, కొండపల్లి వరలక్ష్మి, కుంకుఆదిలక్ష్మి, కృష్ణవేణి, కుంకు తిరుపతయ్య, మామిడి నాగసైదులు, నీలా రామ్మూర్తి, పాతూరి శ్రీనివాసరావు, బొప్పన రాణమ్మ,పాలకూరి రావులమ్మ, నందమూరి బాబురావు, బుడిగె ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చెంపపెట్టు

• కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

అధికార గర్వంతో విర్రవీగుతున్న టిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టో చెంపపెట్టు లాంటిదని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను చూసి కేసిఆర్ మైండ్ బ్లాక్ అయిందన్నారు. మేనిఫెస్టో కమిటీ సభ్యులుగా నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన చామల శ్రీనివాస్ ఉండటం మనకెంతో గర్వకారణం అని అభినందించారు. ఇప్పటికే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ తరుణంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడిన ప్రసంగాన్ని పూర్తిగా బయట పెట్టకుండా ఒక్క పదాన్ని పట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు అని దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉచిత విద్యుత్తును ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో లేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వేముల వీరేశమును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, నాయకులు మాద యాదగిరి, యాస కరుణాకర్ రెడ్డి, జటంగి వెంకట నర్సు, కోట పుల్లయ్య, లింగాల వెంకన్న, గాజుల సుకన్య, గాధగోని కొండయ్య, ఎడ్ల సంధ్యా ప్రవీణ్, గుణగంటి రాజు, నాగులంచ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ప్రజలేందుకు ఓట్లు వేయాలి?

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-మునగాల



ఏనాడూ ప్రజలను, ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలేందుకు ఓట్లు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రశ్నిం చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని మాధవరం, ఈదులవాగు తండా, నేలమర్రి, వెంకట్రాపురం,కలకోవ,మునగాల, నారాయణగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.బెంగుళూరులో మకాం పెట్టే కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజల కష్ట సుఖాల గురించి ఏం తెలుస్తుందన్నారు.ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా వున్న సమయంలో మునగాల మండలం రావణాకాష్టంగా మారిందని గుర్తుచేశారు. అరాచకాలు, దౌర్జన్యాలు కొనసాగడంతో గ్రామాల్లో ప్రశాంతత కరువైందని తెలిపారు.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కమీషన్ల కోసం కక్కుర్తి పడడంతో మాధవరం మంచినీటి ప్రాజెక్టు మూలన పడిందన్నారు.కాంగ్రెస్ మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు.30 ఏండ్లుగా ఎండిపోయిన మాధవరం చెర్వు నేడు శ్రీరాం సాగర్ జలాలతో అలుగు పోస్తుందని చెప్పారు. దీంతో నాన్ ఆయకట్టు గ్రామాల్లో ప్రజల తాగు, సాగునీటి కష్టాలు తీరాయన్నారు.బీఆర్ఎస్‌తో లబ్ది పొంది రాత్రి రాత్రికే పార్టీలు మారే నాయకులకు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు.ప్రజలంతా కారుగుర్తుకు ఓటేసి రెండోసారి తనను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండలఅధ్యక్షులు తొగరు రమేష్,మునగాల తాడువాయి సింగిల్ విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, పార్టీ మునగాల శాఖ అద్యక్షు లు వుడుం కృష్ణ, ఎల్వీ రామయ్య,ఎలకా వెంకటరెడ్డి, తుపాకుల భాస్కర్,మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్ పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుకులకు పట్టం కట్టండి

• సీపీఐ(ఎం) అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

అవకాశవాద రాజకీయాలకు కాకుండా ప్రశ్నించే గొంతుకులకు పట్టం కట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులను గెలిపించాలని కోరుతూ శనివారం పట్టణంలోని చీమల గడ్డ, శివాజీ నగర్, మూసి రోడ్డు, పద్మశాలి కాలనీ, సుందరయ్య నగర్ తో పాటు మెయిన్ రోడ్ లో దుకాణదారులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అవకాశవాద పార్టీలకు అవకాశం ఇస్తే ప్రజా సమస్యలు పరిష్కారం కావన్నారు. సిపిఎం పార్టీకి ఓటేస్తే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బూర్జువా పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సామాజిక న్యాయం కోసం పాటుపడేది సీపీఐ(ఎం)మాత్రమేనన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ కమ్యూనిస్టులు చట్టసభల్లో లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. శాసనసభలో ఒక్క కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే ఉన్న రూపురేఖలు మారుతాయన్నారు. బూర్జువా పార్టీలతో శాసనసభ ప్రజా వేదికగా కాకుండా బూతుల వేదికగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని చెప్పారు. మీ అమూల్యమైన ఓటును సుత్తి కూడా నక్షత్రం గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, సీనియర్ నాయకులు లకపాక రాజు, లూర్దు మారయ్య, నాయకులు చెన్న బోయిన నాగమణి, బహు రోజు ఇందిరా, ఒంటెపాక కృష్ణ, ఏర్పుల రాజేశ్వర్, సాకుంట్ల నరసింహ, గుడుగుంట్ల బుచ్చి రాములు, గింజల లక్ష్మి, చలకాని మల్లయ్య, మర్రి బక్కయ్య, రాంపల్లి ఇందిరా, జగన్ పాల్గొన్నారు.

డబ్బు రాజకీయాలను ఓడించండి



• సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మునగాల

డబ్బుతో రాజకీయాలు చేసే పార్టీలకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్పాలని సీపీఐ(ఎం) కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు తెలిపారు.శనివారం మండల పరిధిలోని మాధవరం,నేలమర్రి, వెంకట్రాంపురం, తాడువాయి, విజయరాఘవపురం, నరసింహుల గూడెం, సీతానగరం, రేపాల, జగన్నాథపురం, కలకోవ,గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీలు డబ్బులతో గెలవాలని చూస్తున్నాయని విమర్శించారు.ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి గెలిచిన తర్వాత కోట్ల రూపాయలను సంపాదించుకునేందుకు కాంగ్రెస్,బీఆర్ఎస్‌లు పోటీ పడుతున్నాయని విమర్శించారు. సీపీఐ (ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే శాసనసభలో ప్రజల గొంతును వినిపిస్తానని చెప్పారు. చట్టసభలలో కమ్యూనిస్టుల వాయిస్ లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. అవకాశవాద విధానాలకు పాల్పడు తున్న పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్య పరిష్కారం కోసం పోరాటాల నిర్వహిస్తున్న తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోట రమేశ్, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బుర్రి శ్రీరాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ,పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బెల్లంకొండ సత్యనారాయణ, జె.నరసింహారావు, షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం, వీరబోయిన రవి, సుందరయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, నారసాని వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాడే పార్టీకి ఓటేయండి

మోతె: ప్రజా సమస్యలపై పోరాడే పార్టీకి ఓటర్లు ఓటు వేయాలని సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు ఓటర్లను అభ్యర్థించారు.శనివారం మండల పరిధిలోని సర్వారం,బుర్కచర్ల, రావిపాడు, సిరికొండ, రాఘవపురం ఎక్స్ రోడ్డు, రాఘవపురం, నామవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో రెండు ప్రధానమైన పార్టీలు ఓటర్లకు డబ్బును ఎరచూపి గెలవాలని చూస్తున్నాయని విమర్శించారు విచ్చలవిడిగా ఎన్నికల్లో డబ్బుని ఖర్చుపెట్టి గెలిచిన తర్వాత కోట్ల రూపాయలు పోగు చేసుకునేందుకు కాంగ్రెస్,బీఆర్ఎస్ పోటీపడుతున్నాయన్నారు. కాంగ్రెస్ నుండి మండలకేంద్రానికి చెందిన జిల్లాపల్లి రాజు సీపీఐ(ఎం)లో చేరారు.ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి సైదులు ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, కందాల శంకర్‌రెడ్డి, ఎలుగూరి గోవిందు, బెల్లంకొండ సత్యనారాయణ మిట్టకడుపుల ముత్యాలు వెంకటేశ్వర్లు,జై నర్సింహారావు,పులుసు సత్యం, ఎస్‌కె.సైదాహుస్సేన్, అనంతగిరి మండల కార్యదర్శి ఆర్.సూర్యనారాయణ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి నాయకులు కాంపాటి శ్రీను, జూలకంటి విజయలక్ష్మి ,కల్లేపల్లి భాస్కర్,పి.సుదర్శన్, ఆరే రామకృష్ణారెడ్డి, జి.ఏసు, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, కొండ భాస్కర్, కే.సత్యనారాయణ, చర్లపల్లి మల్లయ్య, సోమగాని మల్లయ్య, నాగం మల్లయ్య,ఎస్‌కె.జాన్‌బీ, ఎడమపద్మ, దోసపాటి శ్రీను, వెలుగుమధు, చేగువేరా, శీలం సతీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
యాదాద్రి భువనగిరి
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

వయోవృద్ధులకు, వికలాంగులకు హోం ఓటింగ్ సౌకర్యం

- ఈనెల 21 నుంచి 23 వరకు హోం ఓటింగ్ సౌకర్యం
- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



నవతెలంగాణ-భువనగిరిరూరల్

వయోవృద్ధులు, దివ్యాంగులకు ఈనెల 21, 22, 23 తేదీల్లో ఎన్నికల కమిషన్ హోం ఓటింగ్ సౌకర్యం కల్పించినట్టు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు తెలిపారు. శనివారం కలెక్టరేటు కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్స్, పోలీసు అధికారులకు హోం ఓటింగ్ ఏర్పాట్లపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, అందుకోసం 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు భారత ఎన్నికల సంఘం 12డి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంతో ఇంటి వద్ద నుండే ఓటింగ్ సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. . భువనగిరి నియోజక వర్గం నుండి 316 మంది, ఆలేరు నియోజక వర్గం నుండి 309 మంది 12డి ద్వారా హెూమ్ ఓటింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం నియోజక వర్గానికి 4 టీముల చొప్పున ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఒక టీంలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, మైకో అబ్జర్వర్, పోలీసు ఆఫీసర్ ఉంటారని, ఉదయం 7 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సమయమని తెలిపారు. ఓటింగ్ గోప్యతను కాపాడేలా హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించాలన్నారు. మీరు వెళ్లినప్పుడు ఒక వేళ ఓటరు ఇంటిలో లేకపోతే మీరు 23 తేదీన తిరిగి రెండవ సారి వస్తామని, అదే చివరి అవకాశమని తెలియజేయాలని సూచించారు. రెండవ సారి వెళ్లినప్పుడు కూడా ఓటరు లేకపోతే అతను ఓటు వేసే అవకాశం కోల్పోతాడని వివరించారు. హోం ఓటింగులో కంపార్టుమెంట్ ఏర్పాటు చేసి ఓటింగ్ గోప్యతను పాటించాలని సూచించారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



నవతెలంగాణ-వలిగొండరూరల్

బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని పైళ్ల వనిత అన్నారు. శనివారం మండలంలోని వేములకొండలో, వెంకటాపురంలో, ముద్దాపురం గ్రామాలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. వాటితో పాటు శేఖర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు అత్యంత మెజార్టీతో శేఖర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, బోడ లక్ష్మి బాలయ్య, పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి, కొత్త నర్సింహ, ఎంపీటీసీ సామ రాం రెడ్డి, ఆకుల వెంకన్న, జనార్దన్ రెడ్డి, వాకిటి గంగిరెడ్డి, సాయిని నాగేష్ , ధర్మారెడ్డి, ఎలగందుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరు పై కేసు నమోదు చేసి, మద్యంను సీజ్ చేసినట్టు ఎక్సైజ్ సిఐ బి నాగిరెడ్డి శనివారం విలేకర్లకు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యాన్ని కృష్ణ ఇద్దరిపై కేసు నమోదుచేసి 16.59 లీటర్ల మద్యం, రూ.11619 ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యంను అమ్మినా, తరలించినా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సాయికిరణ్ రెడ్డి, వివేక్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై చట్ట సభలో ప్రశ్నిస్తా

- సీపీఐ(ఎం) అభ్యర్థి నర్సింహ



నవతెలంగాణ-బీబీనగర్

భువనగిరి అసెంబ్లీ స్థానం నుండి తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పై చట్ట సభలో ప్రశ్నిస్తానని సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ అన్నారు. శనివారం మండలంలోని మగ్గంపల్లి, రాయరావుపేట్, జంపల్లి, మాదారం, బట్టుగూడెం, చిన్నరావులపల్లి, నెమరగోముల, రాయరావుపేట్, జమీలపేట్, కొండమడుగు తోపాటు బీబీనగర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బీబీనగర్ మండలం లోఅనేక మంది నిరుద్యోగ కుటుంబాలు ఉద్యోగులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నత చదువులు చదివి ప్రైవేటు శిక్షణ కేంద్రాల్లో శిక్షణ తీసుకొని ప్రభుత్వల మీద నమ్మకంతో ఉద్యోగాలు నోటిఫికేషన్ వేస్తే పరీక్ష పేపర్లో లీకేజీతో నిరుద్యోగులు ఎక్కడ దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.వాటిని ప్రభుత్వాలు పట్టించుకునే దాఖలాలు లేవని వాపోయారు. మండల వ్యాప్తంగా పరిశ్రమలు ఉన్న స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. తానను భువనగిరి అసెంబ్లీ నుండి గెలిపించినట్లయితే స్థానిక యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శివర్గ సభ్యులు టంటం వెంకటేష్, ధరావత్ రమేష్ నాయక్, మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి ,ఎల్లంల సత్యనారాయణ, బాలబోయిన జంగయ్య ,బండారి శ్రావణ్, నాయకులు బండారు శ్రీరాములు, ఓవల్ దాస్ కొండల్, తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- బీర్ల అనిత



నవతెలంగాణ-గుండాల

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నిల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి బీర్ల అనిత అన్నారు.శనివారం ఆమె సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు ఆరు గ్యారెంటీ పథకాలపై మండల కేంద్రంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలుచేస్తారని, ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, మహిళ నాయకురాలు రావుల హరితాదేవి నాయకులు సూదగాని రామచంద్రయ్య, పొడిశెట్టి వెంకన్న, ఎండీ.షర్పోద్దీన్, ఎండి సిరాజ్, మైస రమేష్,దార రమేష్, ప్రశాంత్, సాయి,సోమయ్య పాల్గొన్నారు.

'అన్ని రంగాలనూ విస్మరించిన కేసీఆర్'

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ సెంటిమెంటుతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను విస్మరించిన కేసీఆర్ ను, బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రజలు విస్మరించాలని రామన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ కోరారు. శనివారం పట్టణంలోని క్రిస్టియన్ కాలనీ, న్యూ ఎంప్లాయిస్ కాలనీ, రైల్వే స్టేషన్ రోడ్లలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా వేముల వీరేశము గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొహమ్మద్ రెహన్, మండల కాంగ్రెస్ నాయకులు జెల్లా వెంకటేశం, మొహమ్మద్ నాజర్, రామిణి రమేష్, మహమ్మద్ అక్రం, సాల్వేర్ లింగం, గురుకు శివ, మొహమ్మద్ మెహబూబా అలీ, షబ్బీర్, గోదాస్ భాస్కర్, శీను, గోవర్ధన్, మోటె రమేష్, మోటె మహేష్, బర్ల స్వామి, కృష్ణ, సాల్వేరు ప్రవీణ్, రమేష్, ముహమ్మద్ జానీ, లవణం సాయి, ముహమ్మద్ అజార్ చారి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించండి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ ను గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామ చంద్ర రెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలో కనుముక్కుల గ్రామం లో పార్టీ గ్రామ శాఖ అధ్యర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రజా సమస్యల పై పోరాటలు చేసే సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ ని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో మంచాల మధు, నెలకంటి జంగయ్య , పురుషోత్తం రెడ్డి , పాండురంగ రెడ్డి, కుంభం జనర్ధన్, దేవరపల్లి నర్సిరెడ్డి. కోట జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు .

భువనగిరి : పేదల సమస్యల పరిష్కారం కోసం భువనగిరి నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి కొండమడుగు నరసింహను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని హనుమాన్ వాడలో ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సిపిఎం నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బర్ల వెంకటేష్, వనం రాజు, బండెలఎల్లయ్య పల్లెర్ల గంగయ్య, వడ్డే కృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ-వలిగొండరూరల్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కంచనపల్లి, వేములకొండ గ్రామాలలో ఎస్సీ సెల్ మండల నాయకులు దళిత కుటుంబాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 9 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు చేసింది ఏమీ లేదని, దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసినారు అని అన్నారు. ఈ నెల 30 న జరుగనున్న ఎన్నికల్లో అనిల్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు పల్లెర్ల సుధాకర్, పోలెపాక జానకి రాములు, కార్యదర్శి, మస్కు నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి, దేగల అంజయ్య, అధ్యక్షుడు జక్కుజంగారెడ్డి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర పాక నగేష్, కొసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, పులిపలుల రాములు, ఎస్.కె రసూల్, బంగారి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు సిపిఐ (ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ కార్యకర్తలు శనివారం మండలంలోని పుట్టపాక గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆ పార్టీ సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీపీఐ (ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కార్యదర్శి పిట్ట రాములు, గ్రామ ఉపసర్పంచ్ వర్కాల చంద్రశేఖర్, వార్డ్ మెంబర్ పిట్ట రామచంద్రం, సింగిల్ విండో డైరెక్టర్ కేసిరెడ్డి యాదవ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దొంతగాని అమరేందర్,సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి మారయ్య, నాయకులు గాజుల అంజయ్య, పంకర్ల యాదయ్య మర్రి జంగారెడ్డి, మల్లారెడ్డి, కర్నాటి నరేష్, ఈదుల విక్రం, పంకర్ల వికాస్, వంగూరు సాయి కృష్ణ, బొమ్మ కంటి మురళి, ఐతరాజు లింగస్వామి,శంకరచారి,జోకు మహేష్ జోకు వెంకటయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఊదరి సతీష్ యాదవ్, కుతడి సురేష్, వల్లపు విజయ్,శివ ఉన్నారు.

పారదర్శకంగా రెండవదశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్

మొదటిపేజీ తరువాయి...

చేశారు. పోస్టల్ బ్యాలెట్ లు, ఈవీఎం.బ్యాలెట్ పేపర్ లు అభ్యర్థులు స్వయంగా పరిశీలించి చెక్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు కేంద్ర వ్యయ పరిశీలకులు ఈ నెల 19,23 29 తేదీల్లో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలన్నారు. రిటర్నింగ్ అధికారి రవి మాట్లాడుతూ నియోజక వర్గం లో 80కి పై గా ఓటర్ లు,208 మంది, పీడబ్ల్యుడీ ఓటర్ లు 282 మంది మొత్తం 490 మంది ఓటర్ లు హోం ఓటింగ్ కోసం దరఖాస్తులు ఆమోదించిట్టు తెలిపారు. ఈ నెల 20 ,21తేదీల్లో వీరికి పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హెూమ్ ఓటింగ్ నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఆయా తేదీ లలో ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులు వారి ఏజెంట్ లు హెూం ఓటింగ్ కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు.నవంబర్ 20,21 తేదీలలో వినియోగించ ుకొనని వారికి నవంబర్ 27 న నిర్వహించ నున్నట్లు తెలిపారు. హెూం ఓటింగ్ కు రూట్ వారీగా టీమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Spl. JUDICIAL Magistrate of Second Class Court, Bhongir	C.C.No. 852 of 2016	Pending	Sec.188 IPC Disobedience
2.	IV ACMM, Hyderabad	C.C. No. 264/10	Pending	151 Cr. P.C. Cognizable offence to be committed
3.	Junior Civil Judge Court cum JFCM Choutuppal	C.C.No.92 of 2022 distribution of ration cads	Pending	186, 290, 34, 353, 427, IPC Obstructing the public Servant, public Nucence, assault Mischief causing damage during distribution of Ration Cards

Sl. No.	Name of Court & dates of orders	Description of office (s) and Punishment imposed	Maximum punishment imposed
Nil	Not Applicable	Not Applicable	Not Applicable

అటు...ఇటు జంప్

మొదటిపేజీ తరువాయి...

రోడ్లు డ్రైనేజీలు వేశానని సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నానని ప్రచారస్త్రాలుగా వాడుకుంటున్నారు. ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నదానాలు మజ్జిగ పంపిణీ చేసి ఓటు అడుగుతున్నాడని అతనికి రాజకీయంగా అర్హత లేదని విమర్శలు గుప్పిస్తున్నారు. అతనిపై పల్నాడులో లారీల దొంగతనం కేసు ఉందని, లారీ క్లీనర్‌గా ఉన్న వ్యక్తికి వంద లారీలు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పై కాంగ్రెస్ అభ్యర్థి దీటుగానే విమర్శలు చేస్తున్నారు. ఎమ్మెల్యేగా కలిసి వేలకోట రూపాయలు అక్రమంగా సంపాదించాడని ఏనాడు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి విధానపరమైన ప్రచారాలు కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు ఆంధ్ర రాజకీయం చేస్తున్నారని, తన హయాంలో జరిగిన అభివృద్ధిని అతను చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారని వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నారు. ఎమ్మెల్యే కావాలని ముందస్తుగా కాంగ్రెస్ అభ్యర్థి సేవ ముసుగులో రాజకీయం చేసి చేసి ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పార్టీలు మారారని గ్యారెంటీ ఇవ్వగలరని ప్రశ్నిస్తున్నారు. ప్రాణం ఉన్నంతవరకు ఎర్రజెండా నీడలోనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని మీ బిడ్డగా గుర్తించి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను వేడుకుంటున్నారు. బీజేపీ అభ్యర్థి సాదినేని శ్రీనివాసరావు మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు వెళ్తున్నారు.

కుట్రల తో అధికారం లోకి రావాలని ఆరాటం

- కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయాలని బ్రష్టు పట్టించారు
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎలాగైనా కుట్రలు చేసి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోంది... కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో గాలి లో దీపం లా ఉంది... ఆచరణ సాధ్యం కాని హామీలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది... డిక్లరేషన్ లు అంటూ అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ మభ్య పెడుతుంది.. అని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రం లోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ 1 స్థానంలో నిలిచిందని, సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో తెలంగాణలో ప్రకటించిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. కేసీఆర్ మీద అక్కసు వెళ్లగక్కడం ఒక్కటే కాంగ్రెస్ పని,ఖర్గే లాంటి డమ్మీ వాళ్ళను ముందు పెట్టి కుటుంభ పాలన చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు.అభివృద్ధి నిరోధకానికి, మత కల్లోలకు కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ పార్టీ నీలిచిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రం అగమ్యగోచరంగా తయారవుతుందన్నారు. మోడీ, అమిత్ షా లు తెలంగాణ పై విషం చిమ్మితున్నారు. మాదిగ వర్గీకరణ కోసం బీఆర్ఎస్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే బీజేపీ పట్టించుకోలేదు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదు. నకిరేకల్ లో ఓ దళిత ఎమ్మెల్యేను కోమటిరెడ్డి బ్రదర్స్ ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు అని అన్నారు. ఎన్నో సార్లు చిత్తుచిత్తుగా ఓడిపోయారు కోమటిరెడ్డి బ్రదర్స్.ప్రత్యర్థులపై దాడులు చేస్తూ కోమటిరెడ్డి అన్నదమ్ములు రాజకీయాలను భ్రష్టు పట్టించారు. కోమటిరెడ్డి సోదరులు.. ఉత్తర కుమారులు. ఇద్దరు ఈ ఎన్నికల్లో కూడా ఓడిపోతారని జోష్యం చెప్పారు. కేంద్రం పగ పట్టి బీఆర్ఎస్ నాయకులపై, వారి అనుచరులపై ఐటి దాడులు చేపిస్తోందని ఇది మంచిది కాదన్నారు.

ప్రజా పోరాటాల వారధి సీపీఐ(ఎం)కు మద్దతు ఇవ్వండి

నవతెలంగాణ-నాంపల్లి



ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి కోరారు.శనివారం నాంపల్లి మండలంలోని మేళ్ళవాయి, కేతేపల్లి, నాంపల్లి, పెద్దాపురం, నరసింహులగూడెం గ్రామాలలో ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టులకు ఓట్లు లేవు ..గెలవరన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎర్రజెండా మెడలో వేసుకుని తిరగడం సిగ్గుమాలిన చర్య అన్నారు.కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారన్నారు.రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడింది కమ్యూనిస్టులేనన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు.దేశ చరిత్రలో రైతు వ్యతిరేక చట్టాలను భేషరత్‌గా ఉపసంహరించుకొని రైతు పోరాటాల ఎదుట ప్రధాని మోడీ మెడలు వంచిన చరిత్ర కమ్యూనిస్టులకే ఉందన్నారు.మునుగోడు నియోజకవర్గంలో సాగు,తాగునీటి కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనన్నారు.వారి పోరాటం వలనే గ్రామాలలో ఇళ్ల స్థలాలు దక్కాయని, అట్టి స్థలాలను చిన్నాభిన్నాం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లె వెంకటయ్య, ముఖేష్, కొమ్ము వెంకటయ్య, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల వారధి సీపీఐ(ఎం)కు మద్దతివ్వండి

- ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించాలి
- రాజగోపాల్‌రెడ్డి ఎర్రజెండాను మెడలో వేసుకుని తిరగడం సిగ్గుమాలిన చర్య
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం నల్లగొండ మండలం, దండంపల్లి, అన్నేపర్తి, అప్పాజీపేట, దోమలపల్లి, నర్సింగ్ భట్ల, దొనకల్లు, కంచనపల్లి, అనంతారం, కొత్తపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ కమ్యూనిస్టులకు ఓట్లు లేవు, గెలవరని అన్న రాజగోపాలరెడ్డి ఎర్ర జెండా మెడలో వేసుకుని తిరగడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు సంగారెడ్డిలో సీపీఐ(ఎం) ఆఫీస్ కి వెళ్లి ఓట్లు వేయమని అడగడం ఏమిటని ప్రశ్నించారు. కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగునీటి కోసం పోరాడి ఎస్ఎల్బీసీని సాధించింది కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు పోరాటం వలనే గ్రామాలలో ఇండ్ల స్థలాలు దక్కాయని ఆ స్థలాలను చిన్నాభిన్నం చేశారని అన్నారు. పేదల పక్షాన నిలబడే ఎర్రజెండాకు ప్రజలు మద్దతు ఇవ్వాలని.. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, మండల కార్యదర్శి నడపరాజు సైదులు, కుమ్మరి శంకర్, దండు శంకర్, మండల కమిటీ సభ్యులు గోలి వెంకటమ్మ, బొల్లు రవీందర్ కుమార్, పోలే సత్యనారాయణ, వడ్డేపల్లి గోవర్ధన్, ముక్కామల యాదయ్య, బొల్లోజు భారతమ్మ మంగదుడ్ల యాదయ్య, మానుపాటి ఎల్లయ్య, కట్ట అంజయ్య రుద్రాక్ష రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగాలు సృష్టించాలన్నదే లక్ష్యం

- సుందర పట్టణంగా సూర్యాపేటను తీర్చిదిద్దుతా
- శాంతి భద్రతల విషయంలో రాజీలేదు
- యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట యువతకు ఉద్యోగాలు సృష్టించాలనేదే నా ముందున్న సవాల్ అని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.శనివారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణానికి చెందిన యువకులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అందమైన, సుందర పట్టణంగా సూర్యాపేట ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు.సూర్యాపేటలో శాంతి భద్రతల విషయంలో రాజీలేదన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి చెప్పే బాధ్యతను యువతదేననానరు. రెండు ట్యాంక్ బండ్లు ఉన్న ఏకైక పట్టణం రాష్ట్రంలో సూర్యాపేటనే అని పేర్కొన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే,నెక్లెస్ రోడ్డుని తలపించేలా మూడవ ట్యాంక్ బండ్‌గా నల్లచెర్వును మారుస్తానని తెలిపారు.అభివృద్ధిని అడ్డుకోవడానికి కోర్టు కేసుల పేరుతో నిరోధకులు అడ్డుపడ్డారని, ఎన్ని అవంతరాలు సృష్టించినా అభివృద్ధి లక్ష్యం ముందు అవి నిలబడలేక పోయాయన్నారు.సూర్యాపేట అభివృద్ధి విషయంలో ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టే బాధ్యతను యువతే తీసుకోవాలన్నారు.కారు గుర్తును గెలిపించుకుని భవిష్యత్‌ను నిర్మించుకుందామన్నారు.ఆత్మీయ సమ్మేళనానికి పట్టణం నలవైపుల నుండి తరలివచ్చిన యువత కు మంత్రి ఉపన్యాసం సరికొత్త జోష్ నింపింది.సాయికుమార్, కాసం మణి, అజయ్ ,వసంత్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం జరగగా రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మారుపెద్ది శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ రామ్మూర్తియాదవ్, బత్తుల జానీ పాల్గొన్నారు.



జగదీశన్నపై అభిమానం చాటిన టైలర్

సూర్యాపేటలో అభివృద్ధి పరుగులు పెట్టించి తమ జీవితాల్లో వెలుగులు నింపిన జగదీశన్నకు మద్దతుగా సబ్బండ వర్గాలు ఏకమవుతున్నాయి.పట్టణంలోని రామలింగేశ్వర థియేటర్ వద్ద ఓ టైలర్ అన్న చాటిన అభిమానమే దీనికి నిదర్శనం.శనివారం తమ షాపు ముందు నుండి మంత్రి కాన్వాయ్ వెళ్లడానికి గమనించిన టైలర్ దేవేంద్రాచారి పరుగున వెళ్లి కాన్వాయ్‌ను ఆపాడు. దేవేంద్రాచారి రాకను గమనించిన మంత్రి వాహనం ఆపాల్సిందిగా సిబ్బందికి సూచించారు. మంత్రి వద్దకు చేరుకున్న చారి సూర్యాపేటలో మీరు చేసిన అభివృద్ధికి ఉడతా భక్తిగా మీరు సమ్మతిస్తే నా చేతులతో మీకు బట్టలు కుట్టి బహుమానంగా ఇస్తానని తన కోరికను తెలియజేశాడు.టైలర్ కోరికకు మొదట ఆశ్చర్యపోయిన జగదీశ్‌రెడ్డి దుకాణంలోకి వెళ్లి కొలతలిచ్చి వెళ్లారు.ఆయన రాకతో టైలర్ దంపతులు జగదీశన్నకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా దేవేంద్రాచారి మాట్లాడుతూ మూడోసారి మంత్రి జగదీశ్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమని, పట్టణ ప్రజలంతా జగదీష్ అన్నకు అండగా నిలబడి భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించాలని కోరారు.

ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలకు ఉపయోగం

- కర్నాటక ఎమ్మెల్సీ ప్రకాష్ బాబన్న హుక్కెరి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు తెలంగాణలో అన్ని వర్గాలకు ఉపయోగకరంగా ఉంటాయని కర్ణాటక ఎమ్మెల్సీ ప్రకాశ్ బాబన్న హుక్కెరి అన్నారు. భువనగిరి మండలంలోని అనాజిపురం, నమాత్ పెల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ భువనగిరి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ముందుగా వారికి నమాత్ పల్లి, జిట్టవారిబావి గ్రామంలో వారికి మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. దళిత వాడల్లో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆరు గ్యారంటీలను వివరించి కొండాపురం పుల్లయ్య నివాసంలో తేనీటి ఆతిధ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా హుక్కెరి మాట్లాడారు. అనిల్‌కుమార్‌రెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వివిధ పార్టీల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నిరుద్యోగి, విద్యార్థి విభాగం నాయకులు మారగోని బాలకృష్ణ గౌడ్, నాయకులు బత్తిని బాలకృష్ణ గౌడ్, ఎల్లంల మహేష్ యాదవ్, కంబాలపెల్లి సాయికిరణ్ యాదవ్, కంబాలపెల్లి మణికంఠ యాదవ్, మారగోని కమలాకర్ గౌడ్, పబ్బతి యాదయ్య, మహిళా నాయకురాలు అతికం సునీత గౌడ్ తో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, సిపిఐ జిల్లా నాయకులు ఏషాల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నమాతు పల్లి గ్రామ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు, చిక్కుల వెంకటేశం, కోట పెద్ద స్వామి, అనాజిపురం ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బాలకిషన్, బొల్లెపల్లి అశోక్, నాగయ్య యాదవ్, మట్ట బాలకిషన్, మురళి, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో గాదరి సతీమణి



నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంలోని తిరుమల హిల్స్‌కాలనీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి మరో మారు గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తూ గాదరి సతీమణి గాదరి కమల శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు.తుంగతుర్తి నియోజకవర్గం గతంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉండేదని,ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గాదరి గెలిచిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గంలో అనేక రకాల సంక్షేమ పథకాలతో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందన్నారు. మరో మారు బీఆర్ఎస్‌కు ఓటేసి గాదరిని ఆశీర్వదించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుదురుపాక రాములు, సురేష్, మహిళా కార్యకర్తలు

గుడిబండ గ్రామంలో జోరుగా కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో గ్రామానికి చెందిన యరగని గాంధీతో పాటు 200 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా మెడలో కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలోని బొడ్రాయి సమీపంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ల పై తీవ్ర విమర్శలు చేయడంతో ఓ వ్యక్తి వారికి వ్యతిరేకంగా మాట్లాడడంతో వారి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.ఆ వ్యక్తిని సమావేశం నుండి దూరంగా పంపించడంతో పరిస్థితి చక్కబడింది.మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, పద్మావతిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 3000 మెజార్టీ రావాలని కోరారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ముత్తవరపు పాండురంగారావు, చితకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్‌గౌడ్, మండలఅధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, వీర్ల నర్సింహారెడ్డి, సర్పంచ్ అలివేలు మంగమ్మ, కుక్కడపు నాగరాజు, నవరత్నంరెడ్డి,నాగిరెడ్డి రఫీ, సిద్దు, అస్సలల్లి, మంద సాయి, సతీష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



11సార్లు గెలిచినా.. ప్రజలను పట్టించుకోలేదు

- బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

స్వాతంత్ర్యం సిద్ధించాక దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 11 సార్లు గెలిచి ప్రజలను పట్టించుకోలేదని,నాపై పోటీ చేస్తున్న అభ్యర్థి అసత్య ప్రచారాలు చేస్తున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక, బైరాన్ నగరము ,రాఘవపురం, రాజనగరం, పటేల్ గూడెం ,గుడ్లగూడం, శ్రీనివాసపురం, శివలాల్ తండాలలో శనివారం సునీత విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను నీతికి మారుపేరు, అవినీతికి పోలేదని తెలిపారు. తన భర్త డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి సహకారంతో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రైవేట్ కంపెనీల ద్వారా ఉద్యోగాలకు కల్పించాలని తెలిపారు. గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతున్న యువతకు ఉచితంగా కోచింగ్, భోజన వసతి కల్పించి, పుస్తకాలు పంపిణీ చేశానని గుర్తు చేశారు. బీసీ బంధు,దళిత బంధు తరహాలో గౌడ బంధు పథకం ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళిక రూపొందించారు అన్నారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి సుధ గాని హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ గొంగిడి సునీత గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల అధ్యక్షులు గంగుల .శ్రీనివాస్, మదర్ డెయిరీ డైరెక్టర్, బైరాం నగరం పాల సంఘం చైర్మెన్ దొంతిరి సోమిరెడ్డి,సర్పంచులు ఎస్ రెడ్డి. మహేందర్ రెడ్డి , లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బక్క. రాంప్రసాద్, వడ్ల నవ్య శోభన్ బాబు సభను , పీఏసీఎస్ చైర్మెన్ మొగలిగాని మల్లేశం, బీఆర్ఎస్‌పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో శనివారం కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి మందుల సామేల్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి సుమారు 500 మందితో కాంగ్రెస్‌లో



చేరారు.గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండలనాయకుడు బైరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లాంల యాకయ్య,మాల్‌రెడ్డి వేణురెడ్డి, కుంభం సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్, కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు చేవిటి వెంకన్నయాదవ్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చేస్తున్న అవినీతి అక్రమాలతో పాటు భూదందాలు, ఇసుక మాఫియా ప్రశ్నించే వారి పై దాడులు చేస్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్నందున తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ అయి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు.నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అన్నెపర్తి జ్ఞానసుందర్, తిరుమలగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మూల అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజ్ నరేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు ధరావత్ జిమ్మిలాల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,కందుకూరి లక్ష్మయ్య, పాలకుర్తి రాజయ్య, వేణురావు,బత్తుల శ్రీనివాస్, జేరిపోతుల శోభా, యాదగిరి పేరాల వీరేష్, వై.నవీన్, పాలకుర్తి రాజయ్య, దీప్లానాయక్, దాచేపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఓటర్లంతా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై విష్ణు సూచించారు. శనివారం మండలపరిధిలోని మోదిని పురం, తిమ్మాపురం గ్రామాలలో ఓటర్లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలలో గొడవలు జరగకుండా ఉండాలని , ఎన్నికల సమయంలో నమోదయ్యే కేసులు చాలా కఠినంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు



దొనకొండ రమేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ నకిరేకంటి విజయ్‌తో పాటు పలువురు శనివారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలపరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు టిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు లింగయ్య,కాసర్ల నాగయ్య కాసర్ల వెంకన్న కాసర్ల చంద్రయ్యతో పాటు మరో 50 మంది కాంగ్రెస్‌లో చేరారు.

శ్రీ సీతారామచంద్ర స్వామికి వెండి కిరీటాలు బహూకరణ

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని మిర్యాల గ్రామంలో గల రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీ తా రా మ చ ం ద్ర స్వా మి ,



లక్ష్మణుడు,హనుమాన్ దేవతా ఉత్సవ మూర్తులకు యాదాద్రి భువనగిరి జిల్లా లింగోజిగూడెం కి చెందిన కొంగరి రమేష్ కళమ్మ దంపతులు 50 వేల రూపాయల వ్యయంతో వెండి కిరీటాలను తయారు చేయించి శనివారం స్వామివారలకు బహూకరించారు.ఈ సందర్భంగా . స్థానిక సర్పంచ్ కనకటి సునీత వెంకన్న,ఆలయచైర్మెన్ కనకటి పల్ల వెంకన్న కిరీటాలు దాతలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ గౌడ్,ఉప సర్పంచ్ మన్నెం రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దింటి మధు, కనకటి శ్రావణ్,అనంతుల రాజు,మన్నెం శంకర్,పండితులు హగ్రీవాచార్యులు,దాత కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్ఓ కార్యాలయంలో రాండమైజేషన్‌పై అవగాహన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, అబ్జర్వర్ల సమక్షంలో రెండో రాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రక్రియలో అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు.ఏ పోలింగ్‌స్టేషన్‌కు ఏ ఓటింగ్ యంత్రం పంపిస్తున్నారో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, కలెక్టరేట్ హెచ్‌హెచ్‌పీ రఘు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల భద్రతను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా వ్యవసాయ మార్కెట్ గోదాంలలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌ల, కౌంటింగ్ కేంద్రాల భద్రతను శనివారం ఎస్పీ రాహుల్‌హెగ్డే రిటర్నింగ్ అధికారులు, పోలీసు నోడల్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిబంధనల ప్రకారం బారీకేడ్‌లు ఏర్పాటు చేస్తున్నామని, అధికారుల పర్యవేక్షణలో పూర్తి రక్షణ బందోబస్తు ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనల మేరకు కేంద్ర బలగాల ఆర్మ్ టీమ్ లను విధుల్లో ఉంచామన్నారు.సీసీటీవీ నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారి, సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరబ్రంహచారి,డీఎస్పీలు నాగభూషణం, రవి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్



రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్,సీఐలు పాల్గొన్నారు.

దండు మైసమ్మ వద్ద కొబ్బరికాయల వేలం పాట

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలపరిధిలోని నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయం వద్ద శనివారం కొబ్బరికాయలు పూజ సామగ్రి వేలం పాటలు నిర్వహించారు.కొబ్బరికాయలవేలాన్ని నెమ్మికల్‌కు చెందిన బిజీగే సైదులు రూ.10.07 లక్షలకు దక్కించుకోగా, లడ్డూ, పులిహోర వేలాన్ని రూ.1.70 లక్షలకు అదే గ్రామానికి చెందిన సైదులు దక్కించుకున్నారు.పూజా సామగ్రి వేలం సరియగు పాట రాకపోవడంతో వాయిదా వేశామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, ఈవో కుశలయ్య సర్పంచ్ దావీదు,ఎంపీటీసీ ముత్తయ్య, ఉపసర్పంచ్ ఉపేందర్, సిబ్బంది నగేష్, సైదులు, శ్రీనివాస్, రమేష్ స్టాలిన్ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు ఆకర్షించే బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ఆకర్షించే బీఆర్ఎస్‌లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుతున్నారని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల్‌రావు అన్నారు.శనివారం మండలపరిధిలోని ఎడవల్లిలో నూతనంగా ఆ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు అవగాహన కల్పించారు మూడవసారి తుంగతుర్తిలో గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోనే కొనసాగుతా

- అనంతగిరి గ్రామమాజీ సర్పంచ్ చిన్న వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు సారథ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అనంతగిరి గ్రామ మాజీ సర్పంచ్ చిన్న వెంకటేశ్వరరావు శనివారం స్పష్టం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం బీఆర్ఎస్‌ని వీడి తన అన్న చందర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరానని పేర్కొన్నారు. తిరిగి సాయంత్రం మళ్లీ బీఆర్ఎస్ నాయకులు వచ్చి వారితో ఉన్న ఫొటోలు కావాలని కొంతమంది సోషల్ మీడియాలో షేర్ చేశారన్నారు.తాను బీఆర్ఎస్‌లో చేరినది అవాస్తవమని తెలిపారు. కాంగ్రెస్‌లోనే ఉంటానని గ్రామంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకంగా నిలవాలి

- కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ నీలా సత్యనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని కిట్స్



మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యా సంవత్సరం విద్యార్థులు ప్రథమసంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల నుండి అనేకమంది సీనియర్లు ఉన్నత లక్ష్యాలకు ఎదిగారన్నారు.జూనియర్‌లు సీనియర్ల నుండి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంట నాగేశ్వరరావు మాట్లాడుతూ కళాశాలలో అన్ని ప్రమాణాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ పి.గాంధీ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు పేరు తేవాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో హెచ్ఓడీలు ఎన్.రమేష్ స్రవంతి,నరేష్‌రెడ్డి, జనార్ధన్,ఎజాజ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలస్థాయిలోనే ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకోవాలి

- ఎండీఆర్ సంస్థల చైర్మెన్ మీరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నతలక్ష్యాలను ఎంచుకొని పట్టుదల శ్రద్ధతో కష్టపడి చదివినట్టయితే వారు ఎంచుకున్న



లక్ష్యాలను సులభతరంగా చేరుకుంటారని ఎండీఆర్ పాఠశాలల చైర్మెన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు శనివారం పాఠశాలలో జరిగిన విద్యార్థుల ఒక్కరోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యార్థులు నిరంతరం కష్టపడి చదివినట్టయితే ఆశయ సాధనలో జయవంతమవుతారన్నారు.తల్లిదండ్రులూ విద్యార్థులకు సహకరించడంతోపాటు ప్రోత్సహించాలన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో జరిగే విద్యాభ్యాసంతో పాటువివిధ రకాల అంశాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు.ఇది విద్యార్థులలో తెలివితేటలు పెంపొందటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాదరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్, వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తూ పదేళ్లలో గాదరి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ, ఇంతకు మించి మంచి సంక్షేమ పథకాలతో ముందుకు పోవాలంటే మూడవసారి మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి గాదరిని మెజారిటీతో గెలిపించుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్,నాయకులు సందీప్ నేత, ఆనగందుల మల్లేష్, పోతరాజు అఖిల్, అజయ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ ప్రచారం

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం, నరసింహులగూడెం, కంచుగట్లగూడెం గ్రామాలలో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుడైన తనను గుర్తించి ఓటు వేసి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గెలిచిన తర్వాత మూడు నెలల్లో నర్సింహులగూడెం, పేరబోయినగూడెం గ్రామాలకు రోడ్డు నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షులు తోడుసులింగయ్య,ఎల్మకంటిసోమన్న, యుగంధర్, నాగరాజు, వెలుగు రమేశ్, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని కూచిపూడి, కూచిపూడి తండా, తొగర్రాయి , గుడిబండ గ్రామాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూచిపూడి గ్రామంలో జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కూచిపూడి తండా గ్రామంలో హాజీనాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. తొగర్రాయి గ్రామంలో గ్రామ నివాసి ఎస్సీ కాలనీ 9వ వార్డు నెంబర్ యలమర్తి ఆదం,కలకొండ బాబు, కలకొండ గోపాలరావు, లిక్కి నరేష్ పలువురు బీఆర్ఎస్ నాయకులు అమరనాయిని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ మల్లెల రాణి, మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, శెట్టి విజయభాస్కర్, మదన్, కేఎల్ఎన్ ప్రసాద్, ఎంపీటీసీ లిక్కి గురమ్మ వెంకటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి సులోచనరావు ,కాంగ్రెస్ నాయకులు నరసింహారావు, కొండలరావు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య మనుగడకు ఓటు కీలకం

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజాస్వామ్య మనుగడకు ఓటు కీలకమని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్,ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా బొమ్మరబోయిన కేశవులు తెలిపారు.శనివారం పట్టణంలోని త్రివేణి ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన ఓటర్ చైతన్య అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయిగౌడ్, సీఐటీ రాము, త్రివేణి కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, సమాచార హక్కు పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ పూర్ణచందర్‌జావు, సైదిరెడ్డి, సభ్యులు కట్ట శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది కేపీచారీ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజాసంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని రాష్ట్రంలో కాంగ్రెస్ ఎఅధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదం రెడ్డి పిలుపుమేరకు,నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ ఆదేశానుసారం గండి మైసమ్మకు ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ బాలలక్ష్మి, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సీనియర్ నాయకులు రామ్మూర్తి, ఓరుగంటి సత్యనారాయణ, పెద్దబోయిన అజయ్, కటకం ఉప్పలయ్య, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు గంగరాజు, రవికుమార్, రాంబాబు, హుస్సేన్ ,సిద్ధిక్ , నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతవాతావరణంలో బొడ్రాయిపండుగ జరుపుకుంటాం

నవతెలంగాణ-చివ్వెంల

ఈనెల 21 నుంచి 24వరకు మండలంలోని మోదిన్‌పురం గ్రామంలో వివాదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు జరుపుకోనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.శనివారం మోదినిపురం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠించకుండా కొంతమంది కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారని తెలిపారు.కానీ గ్రామంలో వివాదాలకు అవకాశం లేకుండా గ్రామస్తులందరం కలిసి బొడ్రాయి ప్రతిష్ఠఉత్సవాలను విజయవంతం చేసుకుంటామన్నారు.గ్రామంలో ఎవరి మనోభావాలకు ఇబ్బంది కలిగించకుండా నిర్వహించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిలుముల వెంకన్న, జానయ్య, రజనీకాంత్, ఏసు, భాస్కర్, సగరపు భాస్కర్, రవి, ఇరుగు సైదులు, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కుంచమర్తి గ్రామంలో బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ శనివారం ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకు ఓటేసీ మూడోసారి గాదరిని ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉగ్రం ఉపేంద్ర లింగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు దుబ్బాక యల్లం రాజు, బీఆర్ఎస్ నాయకులు ఉగ్గం లింగరాజు,అలుగుబెల్లి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి సమక్షంలో జై గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని అబ్బులుగౌడ్, కొంతమంది కార్యకర్తలు బీఆర్ ఎస్‌లో చేరారు. వారికి జగదీశ్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్ నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు,బీఆర్ఎస్ నాయకులు రామగిరి నగేష్, ధరావత్ బాబునాయక్, మిర్యాల గోవిందరెడ్డి, లచ్చిరాంనాయక్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాదరి గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను ఆశీర్వదించి గెలిపించాలని రైతుబంధుమండలకోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్ అన్నారు.శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ గాదరిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, జటంగి సత్యనారాయణ, మట్టిపల్లి వెంకట్, రేగటి శ్రీను, గుండగాని వెంకన్న, పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు,ఎమ్మెల్యే సైదిరెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీటీసీ గుడుగుంట్ల సైదులు, ఆర్ఎంపీ.కొండ గంగయ్య,శోభన్ బాబు,ధూపాటి కిష్టయ్య, బురిగొర్ల రాములుబీఆర్ఎస్‌లో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సత్య నారాయణరెడ్డి,మార్కెట్ చైర్మెన్ శ్రీధర్‌బాబు,మార్కెట్ మాజీ చైర్మెన్‌రమేశ్‌బాబు, మాజీ మండలఅధ్యక్షులు లచ్చిరెడ్డి, పంగ శ్రీను,నీటిసంఘం అధ్యక్షుడు యామిని వీరయ్య,నాయకులు జగతయ్య,సందీప్‌రెడ్డి, నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు పడేనా... ఓట్ల లెక్క కుదిరేనా..!

- మద్దతుదారులతో వివిధ పార్టీల నేతల సమాలోచనలు
- కుల, మహిళ , యువజనుల ఓటు బ్యాంకుపై పకడ్బందీగా వ్యూహం
- మద్దతుదార్ల ఓట్ల లెక్కల్లో నేతలు
- గత ఎన్నికల్లో నియోజకవర్గాల్లో పోలైన వాటిపై పోస్టుమార్టం
- బూత్ స్థాయి నుండే అనుకూల, ప్రతికూల లెక్కలు






నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీ బరిలో నిలిచే వివిధ పార్టీల నేతలు లెక్కల్లో బిజీబిజీగా ఉన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఎన్ని ఓట్లతో విజయం సాధించాం, ఎన్నింటితో ఓడిపోయామనే విషయంపై బేరీజు వేసుకుంటున్నారు.అప్పుడు ఎన్ని ఓట్లు పోలయ్యాయి, ఇంకెన్ని రాబడితే గెలుస్తామనే విషయంపై సహచరులతో,మద్దతుదారులతో సమాలోచనలు చేస్తున్నారు.గత ఎన్నికల్లో సహకరించిన వారిని దగ్గరికి చేసుకుంటూ ముందుకెళుతున్నారు. కుల సంఘాలు, యువజన సంఘాలు, మహిళల ఓట్లు ఎన్ని అనే దానిపై ఆరా తీస్తున్నారు.బూత్‌స్థాయిపై దృష్టి సారించి వాలంటీర్లను నియమించుకునే పనిలో నిమగ్నమయ్యారు. దీంతో జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. గత ఎన్నికల్లో పోలైన ఓట్లలో ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు పడ్డాయి..ఏ వర్గం నుండి మద్దతు లభించింది, కుల ఓట్లు ఎన్ని, యువజన, మహిళల నుండి లభించిన మద్దతు ఎన్ని.. అనే ఓట్ల లెక్కల్లో నేతలు బిజీగా మారుతున్నారు.గత ఎన్నికల్లో మద్దతు పలికిన వర్గాల వారిని మళ్లీ మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. దీంతో తమ మద్దతు ల ఓట్ల లెక్కలు పక్కాగా ఉండేలా నేతలు పక్క వ్యూహం తో అడుగులు వేస్తుండడంతో పాలిట్రిక్స్ హీటెక్కుతున్నాయి.ఎన్నికల నేపథ్యంలో నేతల ప్రచారం ప్రతి ఇంటికి చేరుతుంది. జిల్లాలో ప్రతిపక్ష అభ్యర్థులు అధికారపార్టీకి దీటుగా ప్రచారాన్ని చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఓటర్ల మనస్సును కొల్లగొట్టేందుకు వ్యూహం పన్నుతున్నారు. గత ఎన్నికల్లో పోలైన ఓట్లను కాపాడుకుంటూ కొత్త ఓటుబ్యాంకును సృష్టించుకునే పనిలో నేతలు నిమగ్నమయ్యారు.ఆయా పార్టీలు సొంత బలంతో పాటు కుల సంఘాల ఓట్లకు గాలం వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు మహిళ ,యువజన ఓట్లను కూడా తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. గత ఎన్నికల్లో పోలైన ఓట్లపై బూతుల వారీగా పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. బూతు స్థాయిలో ఎక్కడ మైనస్ ఉన్నదో మరెక్కడ ప్లస్ ఉన్నదో అంటూ ఓట్ల కూడికలు, తీసివేతల్లో నేతల అనుచరులు, మద్దతుదారులు యమ బిజీగా మారిపోయారు .ప్రతి పోలింగ్ బూత్ నుండి నెట్వర్క్ ఏర్పాటు చేసుకుంటున్నారు .పోలింగ్ బూత్ లో ఉన్న ఓటర్ల కులాలను, వయస్సు లను, మహిళలు ,యువకులను ఇలా రకరకాలుగా విభజించి వాలంటీర్లను నియమించుకుంటున్నారు. ప్రధానంగా జిల్లాలోని సూర్యాపేట నియోజకవర్గంలో ఓట్ల లెక్కల్లో చీలికలు ఏర్పడనున్నాయి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన గుంట కండ్ల జగదీశ్ రెడ్డి 68,650 ఓట్లు రాగా 37. 34% ఓట్ల శాతం నమోదయ్యాయి. ఈసారి కూడా ఆయన బిఆర్ఎస్ పార్టీ నుండి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. ప్రధానంగా ఈసారి ఓట్లలో చిలిక ఏర్పడే అవకాశం ఉందని ఆ పార్టీ ఆశ పెట్టుకుంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న విభేదాలతో పాటు చీలికలు, పేలికలు, అసంతృప్తులు తనతనకు కలిసొస్తాయని జగదీశ్ రెడ్డి భావిస్తున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉనికిలేని బిజెపి తనకు పోటీ కాదని ఆయన పలుమార్లు ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఇది గాక ప్రతి ఇంట్లో ఏదో ఒక సంక్షేమ పథకం రూపంలో తాను కనిపిస్తానని ఆ రకంగా ప్రజల ఓట్లు తనకే పడతాయనే ధీమాలో ఉన్నారు. అదేవిధంగా రైతులకు ఇస్తున్న 24 గంటల విద్యుత్, రైతు పెట్టుబడి సాయం,సంక్షేమ పథకాలు విజయానికి ఆక్సిజన్ లా పనిచేస్తాయని జగదీశ్ రెడ్డి భావిస్తున్నారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీలో గత ఎన్నికల బరిలో రాం రెడ్డి దామోదర్ రెడ్డి పోటీ చేయగా 62,683 ఓట్లు పోలవగా 34.1 శాతం ఓట్లు నమోదయ్యాయి. గతంలో ఓట్లు పోలయ్యే దాన్నిబట్టి అవన్నీ కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అని, అధికార పార్టీ వ్యతిరేకత తనకూ కలిసి వస్తుందని దామోదర్‌రెడ్డి పేర్కొంటున్నారు. అదేవిధంగా దళితులు, నిరుద్యోగ యువత,మైనార్టీలు, మహిళలను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ ఓటు బ్యాంకు క్యాడరు చెక్కుచెదరలేదని ఈసారి ఓట్ల మెజారిటీ పెరిగి గెలుపు సునాయాసం అంటున్నారు.అదేవిధంగా తమ్ముడు పటేల్ రమేష్‌రెడ్డి మద్దతుతో పాటు కాంగ్రెస్, సీపీఐ, టీజేఎస్,వైఎస్ఆర్‌సీపీల ఓటు బ్యాంకులు కలిపితే గెలుపు ఖాయమంటున్నారు. ఇకపోతే గత ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన సంకినేని వెంకటేశ్వరరావుకు39,240 ఓట్లు పడగా 21.35 శాతం ఓటు నమోదయ్యాయి. గత ఎన్నికల్లో లభించిన ఆదరణ నేడు లభిస్తుందా.. లేదా అనే సందిగ్ధం నెలకొంది. అదేవిధంగా బీజేపీపై జీఎస్టీ ,నోట్ల రద్దు ప్రభావం పడే అవకాశం ఉంది. ఇది గాక దళిత, గిరిజన, ముస్లిం మైనారిటీలపై జరుగుతున్న దాడులు కలిసి రాని అంశాలుగా పరిగణించాల్సి వస్తుందని పలువురు పేర్కొం టున్నారు. ఇది గాక బీజేపీలోని పాత నాయకులు సహకారం అంతంతమాత్రంగానే ఉన్నది. కాగా పార్టీ కంటే కూడా కేవలం తన చరిష్మాతో పాటు సంకినేని వెంకటేశ్వరరావు అనే పేరు ను చూసి ఓట్లు వేయాలని ఆయన మద్దతుదారులు, అభిమానులు కోరుతున్నారు. ఇక ఈ సారి నూతనంగా బహుజన సమాజ్ పార్టీ బీసీ నినాదంతో ఎన్నికల బరిలోకి దిగింది.వట్టే జానయ్య యాదవ్ బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఓటు బ్యాంకుగా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాల ఓట్లతో పాటు ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులు, యువకుల ఓట్లతో పాటు ప్రభుత్వం పై వ్యతిరేకత కలిసి వచ్చే అంశాలని ఆయన అభిప్రాయపడుతున్నారు. గతంలో ఎన్నడూ కూడా బీసీ వర్గాలకు పోటీచేసే అవకాశం రాలేదని అగ్రవర్ణాల మధ్య పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థి అయిన తనకు ఓటు వేయాలని ఆయన ప్రజలను అభ్యర్థిస్తున్నారు.ఈ రకంగా నియోజకవర్గంలో చతుర్ముఖ పోటీ ఉండే అవకాశాలు ఉన్నాయి.ఎవరి ఎత్తులు వారే రూపొందించుకొని ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మరీ ఈసారి ప్రజల తీర్పు ఏ విధంగా ఉండనున్నదో వేచి చూడాలి.

బహుజనులను చైతన్యపరిచేందుకే బీఎస్పీలో చేరా

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-చివ్వెంల

బహుజనులను చైతన్యపరచడానికి తాను బీఎస్పీలో చేరానని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ అన్నారు.శనివారం మండలంలోని తుల్జారావుపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన జానయ్య యాదవ్‌కు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వకపోవడంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంతాచారి ఆత్మ ఘోషిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీకాంతాచారి ఆత్మ శాంతించాలంటే బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. బహుజనులు ప్రాణత్యాగాలు చేస్తే దొరలు పరిపాలన చేస్తున్నారని అన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి చేసే అక్రమాలను ప్రజలకు చెప్పేందుకు చావునోటిలో తలపెట్టి బయటికి వచ్చినట్టు తెలిపారు.ఏనుగు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోనాయకులు బోడపట్ల శ్రీను, సుంకరబోయినరాజు, దేశబోయిన సురేష్, పచ్చిపాల మధు, బోడపట్ల ప్రవీణ్, పచ్చిపాల నవీన్, గ్రామ ఇన్‌చార్జి వెంకన్న, ధనమూర్తి, వీరన్న, వెంకన్న, ఉదయ్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన బీర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి సోమయ్య కాంగ్రెస్ మండల నాయకులు కమటం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు మండల నాయకులు కమటం శ్రీనివాస్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిత్తలూరి వెంకటయ్య పొదిల వెంకన్న మామిడి శ్రీను మామిడి అవిలయ్య వే ర్పుల మహేష్ రాకేష్ గణేష్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు చూసి ఆకర్షితులై, ఆలేరు బీఆర్ఎస్ కార్యాలయంలో,మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. బహదూర్‌పేట 6వ వార్డు నుండి జెట్ట వెంకటేష్, గజరాజు అశోక్, వనస్వరి ఐలయ్య, జంపాల ఆంజనేయులు, పాడిశెట్టి. తిరుపతయ్య, రసమల్ల కొండల్, రాస మల్ల రేవంత్ కుమార్, రాసమల్ల రాంనరసయ్య , రాస మల్ల అమర్నాథ్, కాటం సాయిలు, కాటం వెంకటేష్, కాటన్ ప్రవీణ్ కుమార్, సుద్దాల రంజిత్ కుమార్, పగిడిపల్లి. శ్రీను, బరాబర్ బాలు, ఇమిడి బాల నరసయ్య, ఇమ్మిడి రాజు, బరాబరి భూపతి, భరత్ కుమార్, నార. సాయి చరణ్, బరాబరి.శ్రీకాంత్, బరాబరి. నరేష్, రసమల. కృష్ణ, రసంమల్ల. లక్ష్మణ్, కల్లూరి. నరసింహులకు బీఆర్ఎస్ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి.శంకరయ్య , ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట. మల్లేష్ గౌడ్,బహదూర్ పేట మాజీ సర్పంచ్, జంపాల. దశరథ,6వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్, రాయపురం. నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



యాదవ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఈనెల 22వ తేదీన బుధవారం రోజున తుర్కపల్లి మండలంలో జరిగే యాదవ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు కుకుట్ల ఈశ్వర్ యాదవ్ కోరారు. మండలంలోని తిమ్మాపురం, ప్యారావరం, చీకటి మామిడి, బొమ్మలరామారం,చౌదర్ పల్లి, గ్రామాల్లోని యాదవులతో శనివారం సమావేశం నిర్వహించారు.యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్ రానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరారెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి రాజయ్య యాదవ్, మల్యాపురం సర్పంచ్ మేకల బాలకృష్ణ యాదవ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు ర్యాకల రమేష్ యాదవ్, తుర్కపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు సీత రాజు యాదవ్, రాసాల మల్లేశం యాదవ్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి శ్రీశైలం యాదవ్ పల్లెపాడు గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు దాసరి గురువయ్య యాదవ్, మానుక రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అండగా కాంగ్రెస్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం అన్నారు. శనివారం పురపాలక కేంద్రంలో సీతవానిగూడెంఇంటింటి తొమ్మిదో వార్డు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రమేష్. సూర పల్లి రాము సీత సుధాకర్ జయసూర్య శ్రీరాములు భాస్కర్ చందు నవీన్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు 6 సంక్షేమ పథకాల పై ప్రచారం

నవతెలంగాణ-బొమ్మలరామారం

అలేర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కొరకు మండలం మర్యాల గ్రామంలో ఉదయం 7 గంటల నుండి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీల పథకాలపై కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత వంటి ఆరు సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్నారు. హస్తం గుర్తుపై మన అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి రాజిరెడ్డి, మొకు మధుసూదన్ రెడ్డి, చీర సత్యనారాయణ, ముద్దం శ్రీకాంత్ రెడ్డి,దేశెట్టి చంద్రశేఖర్,దయాకర్ రెడ్డి,తోటో వెంకటేష్, చంద్రారెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, నర్సిరెడ్డి, గోపి,కృష్ణ, ఉపేంద్ర, ఐలేష్, కలీం,జమీల్, చక్రి, వినోద్, శ్రీకాంత్, అభి,చంద్రం, తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



'అవకాశవాదులే పార్టీ మారుతున్నారు'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారు, నాయకులే స్వార్థం రాజకీయాలకు పాల్పడుతూ అటు పార్టీకి, పార్టీ కార్యకర్తలను మోసం చేసి వెళ్లడం సిగ్గుచేటని బి ఆర్ఎస్ మండల జనరల్ సెక్రెటరీ రచ్చ. రాం నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ అన్నారు, మండలంలోని శారాజుపేట గ్రామంలో వారు ముఖ్య కార్యకర్తలతో మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం చేసిన పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని , పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి ద్రోహం చేసిన నాయకులను ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. ప్రభుత్వం చేస్తున్నటువంటి పథకాలే ఆలేరు నియోజకవర్గం లోని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శారాజీపేట పార్టీ గ్రామ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు ఇస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బీబీనగర్



మండల కేంద్రం తో పాటు గూడూరు, జైనపల్లి, కొండమడుగు, మహదేవపూర్, పడమటి సోమారం, వెంకిర్యాల తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల ను శనివారం నాడు ఎన్నికల ఖర్చుల పరిశీలన అధికారి రాకేష్ కుమార్, పరిశీలించారు. సందర్భంగా బూత్ లేవల్ అధికారులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల రెవిన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా 14 మంది పోటీలో ఉన్నారని ముందస్తుగా అదనపు బ్యాలెట్ యూనిట్లు కేటాయిస్తున్నట్లు తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ్‌నెట్ కే అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అభ్యర్థులకు, వారి యొక్క ఏజెంట్లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.నియోజకవర్గానికి రాండమైజేషన్ ద్వారా అవసరం మేరకు అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయిస్తున్నట్లు తెలిపారు.గోదాములలో ఎఫ్ఎల్ఎస్ పూర్తిచేసి బీయులను రాండమైజేషన్ నిర్వహించి అవసరం ఉన్న బ్యాలెట్ యూనిట్లను అదనంగా కేటాయించడం జరుగుతుందన్నారు. ర్యాండమేజేషన్ అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ లో స్కాన్ చేసి రాండమైజేషన్ క్రమ సంఖ్య ఆధారంగా వేరుచేసి ఆయా పోలింగ్ కేంద్రాలకు పంపిణీకి ఆర్‌ఓల ఆధ్వర్యంలో అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి అసిస్టెంట్ ఎన్నికల అధికారి యాదగిరిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను అవమానించే రీతిలో వ్యాఖ్యలు

నవతెలంగాణ-సూర్యాపేట

నకిరేకల్ ,సూర్యాపేట తుంగతుర్తిలో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడిన భాషా, ప్రవర్తించిన తీరు ఉద్యమ కారులను అవమానించే రీతిలో ఉన్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రోడ్‌షో లలో రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఎదుగుదల లేని మానసిక స్థితికి నిదర్శనమన్నారు.దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మంత్రి జగదీష్ రెడ్డిపై రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు.నల్లగొండ జిల్లా ఉద్యమస్ఫూర్తి ని అవమానించేలా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 కు 12 స్థానాలలో గులాబీ జెండా ఎగరేసిన సత్తా ఉన్న నాయకుడు జగదీశ్‌రెడ్డి అన్నారు.ఉదయపూర్ డిక్లరేషన్‌ను ఏ తుంగలో తొక్కారో కాంగ్రెస్ నేతలు చెప్పాలని తీవ్ర స్థాయి విరుచుకుపడ్డారు.

రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని, రూ.500కే గ్యాస్ సిలిండర్ లభిస్తుందన్నారు. చేయి గుర్తుకు ఓట్లు వేసి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, పార్టీ మున్సిపల్ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేశ్‌గౌడ్, పల్లం సత్యం, శ్రీను, చెరుకు లింగస్వామి, చింతకింది గణేశ్, బొంగు రమేశ్, వర్కాల రాముగౌడ్ పాల్గొన్నారు.



స్వర్ణకారులను ఆదుకోవాలి



నవతెలంగాణ-రామన్నపేట

స్వర్ణ వృత్తిలోకి కార్పొరేట్ వ్యవస్థ చొరబడి రావడంతో స్వర్ణకారులకు పని లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్వర్ణకారుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి కోరారు. స్వర్ణకారుల ఇటీవల మండల కేంద్రంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న స్వర్ణ వృత్తిదారుడు అక్కెనపల్లి చంద్రమౌళి కుటుంబానికి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలా చారి చేతుల మీదుగా శనివారం ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకార వృత్తిదారుల కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన సంక్షేమ పథకాలను తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఆకారం మధుబాబు, మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షుడు కన్నేకంటి వెంకటేశ్వరాచారి, జిల్లా ఉపాధ్యక్షులు దాసోజు విఠలాచారి, జిల్లా కార్యదర్శి చోల్లేటి పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో సేవా గుణాన్ని పెంపొందింపజేయాలి

నవతెలంగాణ-రామన్నపేట



పిల్లల్లో సేవా గుణాన్ని మానవత్వాన్ని వివరిస్తూ పెంపొందింప చేయాలని ఎన్నారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజగోపాల్ సూచించారు. శనివారం మండలంలోని ఎన్నారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. మేరోజు వెంకటేశ్వర్లు - నాగలక్ష్మి దంపతుల కుమారుడైన మేరోజు సాయి చరణ్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ రూ. 3వేల రూపాయల విలువ చేసే గ్లాసులను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు పాఠశాలకు తోచిన ఉపయోగకరమైన సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ వి. శివప్రసాద్, వి. రమేష్, ఎం. వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న సేన జాతీయ యువజన అధ్యక్షునిగా రవికుమార్ గౌడ్

నవతెలంగాణ-రామన్నపేట



సర్దార్ పాపన్న సేన జాతీయ యువజన అధ్యక్షులుగా మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన పరిటాల (కప్పల) రవికుమార్ గౌడ్ ను హైదరాబాద్ లో నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ కమిటీ నియామక ఉత్తర్వులు జారీ చేయగా జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ హైదరాబాద్ లో నియామక పత్రం రవికుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి, ఇంత పెద్ద పదవి బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల యాదయ్య గౌడ్, బోయపల్లి నాగరాజు, విరమళ్ల రమేష్, సతీష్ గౌడ్, రామకృష్ణ గౌడ్, బ్రహ్మం గౌడ్, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, రవి గౌడ్, మురళి గౌడ్, కల్లూరి శివ కుమార్ గౌడ్, మహేష్ గౌడ్, బాలగోని రాజు గౌడ్, కల్లూరి చిన్న శివ, చిందం భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్య సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-బొమ్మలరామారం



మాజీ సర్పంచ్ దేశెట్టి బుచ్చయ్య 6వ వర్ధంతి, శనివారం రోజున మండల లో మర్యాల గ్రామంలో అయిన కుమారుడు దేశెట్టి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా దేశెట్టి బుచ్చయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు ఇదులకంటి రాజిరెడ్డి, దేశెట్టి లక్ష్మీనారాయణ,చీర సత్యనారాయణ, ముద్దం శ్రీకాంత్ రెడ్డి,తోట వెంకటేష్, చంద్రారెడ్డి, రాజయ్య,మన్నే శ్రీధర్, శ్రీశైలం, ఐలేష్,రాములు, సురేందర్ రెడ్డి, దినకర్,శ్రీహరి,శేఖర్,చక్రి, ఉపేందర్,గోపి కృష్ణ,జాని, చందు, బాలక్రిష్ణ, శ్రవణ్ కుమార్,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్‌కు సంసిద్ధంగా ఉండాలి

- ఉదయం 6 గంటలకే రిపోర్ట్ చేయాలి
- తుది నిర్ణయం ఆర్వోలదే
- కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

శాసన సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కు సంసిద్ధంగా ఉండాలని కౌంటింగ్ సూపర్వైజర్ లు,కౌంటింగ్ అసిస్టెంట్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి. కర్ణన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో కౌంటింగ్ సూపర్ వైజర్ లు,కౌంటింగ్ అసిస్టెంట్ లకు ఎన్నికల కౌంటింగ్ పై ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు శాసన సభ నియోజకవర్గాలైన నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నకిరేకల్, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు డిసెంబర్ 3 న మిర్యాలగూడ రోడ్డు తిప్పర్తి మండలం అని శెట్టి దుప్పలపల్లి పరిధిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాములలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల కౌంటింగ్ మాన్యువల్ పై పూర్తి అవగాహనను ఏర్పరచుకొని పకడ్బందీగా పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిస్పక్ష పాతం గా ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించాలని అన్నారు.కౌంటింగ్ కేంద్రం కు కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6 గంటలకు రిపోర్ట్ చేయాలని అన్నారు.కౌంటింగ్ డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. మొదట పోస్టల్ బ్యాలట్ ఓట్లను లెక్కించాలని, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభించిన 30 నిమిషాలకు ఈవీఎంల లెక్కింపు చేపట్టాలని అన్నారు. ఈ శిక్షణ తరగతులలో ఎన్నికల శిక్షణా నోడల్ అధికారులు రాజ్ కుమార్, వెంకయ్య, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ ఉద్యమ సమయంలో ఏ ఆకాంక్షతో ప్రజలు ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారో నేడు ఆ ప్రజా ఆకాంక్షలు నెరవేరలేదని, రైతులు, విద్యార్థులు, సకల ప్రజలు నిరాశలో ఉన్నారని ప్రస్తుత ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని ప్రొఫెసర్ హరి గోపాల్, కన్నెగంటి రవి, గురువారెడ్డి, రవిచందర్ లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో పదేళ్ల తెలంగాణ.. ప్రజల ఆకాంక్షలు.. కర్తవ్యాలు అనే అంశంపై తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపి జేఏసీ) జిల్లా కన్వీనర్ దర్శనం నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు ముఖ్య వక్తలు గా హాజరై మాట్లాడారు. తెలంగాణలోని బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి ఈ రెండు పార్టీలు ప్రజా ఆకాంక్షలు కు విరుద్ధంగా గత పది సంవత్సరాలుగా పరిపాలన కొనసాగిస్తున సందర్భాన్ని గమనించి, నిలదీస్తూ జ్ఞానవంతమైన ఆలోచనతో కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి టిపిజెఎసి ఎల్లవేళలా ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిపి జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మాదిగల అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని వారి నాయకత్వంలోనే అనేక సంక్షేమ ఫలాలు మాదిగలు అనుభవిస్తున్నారన్నారని ఎమ్మార్పీఎస్సీ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ మాదిగ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో నల్గొండ నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల భూపాల్ రెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఈ ఎన్నికల్లో భూపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించి మాదిగల సత్తా ఏంటో నిరూపించుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో మాదిగలంతా కూడా బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ వారి విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో పుల్లెంల ఏడుకొండలు మాదిగ, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పుల్లెంల యాదయ్య మాదిగ, బొస్క శ్రీను మాదిగ, తిప్పర్తి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు,బరిగల యాదయ్య మాదిగ, నల్లగొండ మండల అధ్యక్షులు పెరిక వెంకటేశ్వర్లు, కనగల్ మండల అధ్యక్షులు లింగయ్య మాదిగ, మాడుగుల రమేష్ మాదిగ, జానయ్య మాదిగ, కొమ్ము సుదర్శన్ మాదిగ, నరేందర్, కొత్తపల్లి పిచ్చయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన అమరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలింది.టీపీసీసీ కార్యదర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి శనివారం హైదరాబాదులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అధ్యక్షతన ఈ చేరిక జరిగింది.అమరేందర్‌రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.భాస్కర్‌రావు గెలుపు కోసం కృషి చేయాలని కోరినట్టు అమరేందర్‌రెడ్డి తెలిపారు. సొంత పార్టీలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని,భాస్కరావును అధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శీనన్న, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల గెలుపుకోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం ఇందుర్తి,మేటి చందాపురం గ్రామలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకై ఎంపీటీసీ సరిత నగేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఏరుకొండ అబ్బయ్య,లపంగి బిక్షం, మందడి అల్వాల్ రెడ్డి,యాదగిరి రెడ్డి,అయితగోని రఘు,రాఘవేంద్ర,మారయ్య,చిలువేరు రమేష్, కుంభం మాధవరెడ్డి,బొల్లోజు శంకరాచారి, బ్రహ్మచారి,యాసిన్, దొడ్డి శీను, లపంగి సాయి, శివ, లక్కీ,దశరథ,యాదయ్య ఊరు పక్క నరసింహ,చంద్రయ్య, సిద్దు సిరిపంగి శ్రీకాంత్,గిరి యాదయ్య,మానుపాటి అంజయ్య, పాల్గొన్నారు.



మునుగోడు గడ్డ రాజన్న అడ్డా

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు గడ్డ రాజన్న అడ్డా అనే విధంగా మునుగోడు నియోజకవర్గం ప్రజలు తీర్పు ఇవ్వన్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం వెల్మకన్నె గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన కరోనా కష్టకాలంలో మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉండేందుకు తమ సొంత ఖర్చుతో వైద్యం , ఆర్థిక సహాయంలు అందజేసి ఎంతో మంది కుటుంబాలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడిగా అండగా నిలిచిన రాజగోపాల్ రెడ్డిని గెలిపించేందుకు నియోజకవర్గంలోని ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు . మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్యమవుతుందన్నారు.ఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై 30 వేల మెజార్టీతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. నేడు గట్టుప్పల మండలంలోని వెల్మకన్నె గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారంను విజయవంతం చేసేందుకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జీలు కర్ణాకర్ రెడ్డి , మల్లికార్జున రావు , గట్టుప్పల కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు మహమ్మద్ , మండల నాయకులు టేకుమట్ల శ్రీరాములు , రావుల శంకర్ , చలమల యాదగిరి రెడ్డి , పర్వతాలు , పెంటయ్య , సిపిఐ మండల కార్యదర్శి రమేష్ , తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన చోల్లేడు ఎంపీటీసీ

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని చోల్లేడు ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారాయణ రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సక్షమంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి , మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీక్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి , ఉప సర్పంచ్ గోదాల శంకర్ రెడ్డి, చిలుముల నరసింహ, మాజీ సర్పంచ్ ముప్ప రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సత్తయ్య గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, వార్డు సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

'జయవీర్ మనవాడు... భగత్ పరాయి వాడు..!'

నవతెలంగాణ-పెద్దవూర

జయవీర్ మనవాడు, నోముల భగత్ పరాయి వాడు,మనవాడిని మనం గెలిపించుకుంటే సాగర్ అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న కూతురు, తెలంగాణ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కల్వకుంట్ల రమ్యారావు అన్నారు.శనివారం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం ఉట్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ట అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. జానారెడ్డి గెలిస్తే ఎలా నాగార్జునసాగర్ ను అభివృద్ధి చేశాడో, జైవీర్ కూడా అంతకన్నా ఎక్కువ అభివృది చేస్తాడని కొనియాడారు. పరాయి వాడు గెలిస్తే అభివృద్ధి జరుగుతుందా, మనవాడు గెలిస్తే అభివృద్ధి జరుగుతుందా, ఆలోచించండి అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో జోష్ తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు బీరెడ్డి బాల్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తోడిమ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల విజయం ఖాయం

నవతెలంగాణ-మర్రిగూడ

బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలవడం ఖాయమని జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.కేసీఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.నూటికి నూరు శాతం తెలంగాణలో మళ్లీ ఏర్పడేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.మర్రిగూడ ప్రజలు బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు చెప్పే వారంటీ లేని గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు తోటకూరి శంకర్,మర్రిగూడ సర్పంచ్ నల్లయాదయ్య,దామెరభీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు,శివన్నగూడ ఎంపీటీసీ దాసరి మమత గోపాల్, మండల ఉపాధ్యక్షులు పందుల పాండుగౌడ్,కారింగు నర్సింహ, వట్టికోటి శేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్య యాదవ్ శనివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీలో నా సేవలను గుర్తించి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చారు. కానీ ఈ మధ్యకాలంలో పార్టీలో గుర్తింపు ఇవ్వకపోవడంతో పాటు అవమానిస్తున్నట్టు పేర్కొన్నారు. మనస్థాపనకు గురై కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేసినట్టు ప్రకటించారు. తన రాజీనామాలను ఆమోదించాలని జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ కు కోరారు.

బాలునాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్‌ను ప్రజలు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిఅన్నారు.శనివారం కాంగ్రెస్ ప్రచార యాత్రలో భాగంగా కొండమల్లేపల్లిలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టి ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి పదేండ్లవుతున్నా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు.బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు.కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమనరెడ్డి, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, మంగ్యానాయక్, ఉపసర్పంచ్ ఏకుల సురేష్, బక్కలయ్య శంకర్, సుధాకర్, ఖదీర్, సేవ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రైతుల ఇబ్బందులను తొలగించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతుల ఇబ్బందులను తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు అన్న భీమోజు నాగార్జునచారి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బైరం బుచ్చయ్యలు కోరారు.శనివారం ఆ పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆరుగాలంశ్రమించి పండించిన పంటను అమ్ముకునేటప్పుడు సరైన ధర రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచి ధర వచ్చే సమయంలో కాంగ్రెస్,బీజేపీ నాయకులు చేసిన కుట్రలో భాగంగా రైస్ మిల్లులపై దాడులు జరుగుతున్నాయని, దాని కారణంగా ధాన్యం ధర తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు.ధర తగ్గించి రైతులను అన్యాయం చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చిట్టిబాబునాయక్, ఎంపీపీ బాలాజీనాయక్, హతీరాంనాయక్, సైదయ్యయాదవ్, చౌగాని భిక్షంగౌడ్, ఇరుగు వెంకటయ్య, పాలుట్ల బాబయ్య, కరీం, రామకృష్ణ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల వారిగా ఈవీఎంలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో పోలింగ్‌స్టేషన్ల వారీగా ఈవీఎంలను కేటాయించినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.శ్రీరాములు తెలిపారు.శనివారం దేవరకొండ ఆర్‌డీఓ కార్యాలయంలో ఎన్నికలు -2023 కు సంభందించి, ఎన్నికల పరిశీలకులు, అసెంబ్లీ ఎన్నికలకు పోటీచేయు అభ్యర్థులు,ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంలకు సంబంధించిన రాండమైజేషన్ చేశారు.అనంతరం ఆయా పోలింగ్‌స్టేషన్లకు ఈవీఎంలను కేటాయించామని తెలిపారు.